# సూర్య

18వ వసంతంలోకి...

www.suryaa.com

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 25, ఏప్రిల్ 2025 8 పేజీలు




## కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జిని కలిసిన కొత్తగూడెం డిఎస్పీ



కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత ను గురువారం కొత్తగూడెం డిఎస్పి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ వారి బృందము కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎం కరుణాకర్ టి రమేష్ కుమార్ కె శివప్రసాద్ రాయల వెంకటేశ్వరరావు ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు రమణారెడ్డి,రవి,చంద్రశేఖర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



- ఇసుక నుండి ఇనుప సామాను షాపుల వరకు కలెక్షన్లు
- ఆయన ద్వారానే అవినీతి సొమ్ము తారుమారు
- అన్ని సౌకర్యాలు కల్పించి ఠాణాలో పెట్టుకున్నారు
- పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్

## పోలీస్ ఠాణాలో ప్రైవేట్ వ్యక్తి

# చేతివాటం..!?

మణుగూరు ,సూర్య (మేజర్ న్యూస్ ) - రక్షక భటుల నిలయం ఇప్పుడు అవినీతి మరకలు అంటించుకుంటుంది. జిల్లాలో ఏదోచోట అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేస్తూనే ఉన్నారు. ఇంత జరుగుతున్న పోలీస్ శాఖలో తప్పులు జరుగుతూనే ఉన్నాయి. తెలంగాణ డీజీపీ జితేందర్ ఆదేశాల ప్రకారం పోలీస్ స్టేషన్లలో ప్రైవేట్ వ్యక్తులతో పనులు చేయించరాదని ఉత్తర్వులు ఉన్నాయి. కానీ మణుగూరు పోలీస్ స్టేషన్లో ఓ ప్రైవేట్ వ్యక్తికి కంప్యూటర్ ఆపరేటర్ గా నియమించి నెలకు సుమారు 50 వేల వరకు జీతం ఇస్తూ స్టేషన్ పనులకే కాక ప్రైవేట్ పనులకు కూడా వాడుకుంటున్నారని స్టేషన్లో గుసగుసలు వినబడుతున్నాయి. ఆ వ్యక్తి గోప్యంగా ఉంచవలసిన సమాచారాన్ని సైతం బయటికి చేరవేస్తున్నాడనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

2వ పేజీలో...



# మమతలో అరుదైన ఆపరేషన్

### మహిళ గర్భా శయం నుంచి 8.8 కిలోల గడ్డ తొలగింపు



ఖమ్మం, ఏప్రిల్ 24 ( సూర్య మేజర్ న్యూస్ ) : ఖమ్మం లోని మమత అస్పత్రిలో గురువారం వైద్యులు అరుదైన ఆపరేషన్ చేసి, రోగి ప్రాణాలను కాపాడినట్లు వైద్యులు మీడియా సమావేశం లో వెల్లడించారు. సూర్యాపేట జిల్లా రంగాపురం గ్రామానికి చెందిన 75 ఏళ్ళ రోగి టి. సుశీల గర్భాశయ వ్యాధితో అస్పత్రిలో చేరింది. డాక్టర్లు పరీక్షలు చేసి ఆమె గర్భ శయంలో 8.8.కిలోల బరువైన గడ్డ ఉందని తేల్చారు.

2లో





## అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు ఇవ్వాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

### సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలు కుండలతో నిరసన

కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపాలిటీ పరిధిలో మంచినీరు డ్రైనేజీ కోతుల కుక్కల బెడద వంటి స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ హెచ్చరించారు. మున్సిపాలిటీలో కిన్నెరసాని మంచినీరు ప్రతిరోజు విడుదల చేయాలని ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక సింగరేణి హెడ్ ఆఫీస్ పార్కు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఖాళీ బిందెలు కుండలతో ప్రదర్శన నిర్వహించారు.

2వ పేజీలో...

## గాంధేయవాద ఐక్య ఉద్యమాలతోనే

# సమస్యల పరిష్కారం



డాక్టర్.కూరపాటి, డాక్టర్ కేవీకె., కవి.సీనియర్ జర్నలిస్ట్ ప్రసేన్.



- మైనారిటి హక్కుల సాధన కోసం... హమ్.. సబ్... ఏక్... హై...
- దేవుడి మాన్యాలైన వక్ఫ్ భూములపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం తగదు..
- ప్రభుత్వ ఏర్పాటు, అధికార పీఠ అధిరోహణ కృషికి దిశగా ముస్లిం మైనారిటీల పాత్ర కీలకం.,, ముస్లింలకు ఫలాలు శూన్యం..:రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాధిక్ అలి.

6వ పేజీలో...

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు.

2లో

# పోలీస్ ఠాణాలో ప్రైవేట్ వ్యక్తి చేతివాటం..!?

మొదటి పేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధం లేని వ్యక్తిని ఇక్కడికి తీసుకువచ్చి ఆయనకు ఆ బాధ్యతలు ఎందుకు అప్ప చెప్పారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేగాక ఆయనకు వేలల్లో జీతాలు ఇస్తూ భోజనం వసతి కల్పిస్తూ మరి పని చేయించుకోవడం పట్ల కారణాలు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### అన్ని వసూళ్లు ఆ ప్రైవేట్ వ్యక్తి ద్వారానే..!

జిల్లాలోని మణుగూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఓ ప్రైవేట్ వ్యక్తి వసూల్ రాజా అవతారం ఎత్తి ఇసుక ట్రాక్టర్ల యజమానుల నుండి ఇనుప సామాను షాపుల వరకు అన్ని తానే వ్యవహరిస్తూ మామూళ్లు వసూలు చేసి అధికారులకు అందజేస్తాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనాధికార పని ఏదైనా ఆయనే చేస్తాడని ఆయన ద్వారానే స్టేషన్ కు మామూలు వస్తాయని పలువురు పోలీస్ సిబ్బంది చర్చించుకుంటున్నారు. గతంలో పనిచేసిన అధికారులు ఈ విషయాన్ని పై అధికారులకు తెలియకుండా గోప్యంగా ఉంచారా లేక అందరికీ తెలిసే ఈ తతంగం నడుస్తుందా అనేది వారి విశ్వసనీయతకే వదిలివేయాలి. ఫ్రెండ్లీ పోలీస్ సింగ్ నిర్వహించమని ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నప్పటికీ కొందరు పోలీసుల నోటి దురుసు వలన స్టేషన్ కు సామాన్య ప్రజలు రావాలంటే జంకుతున్నారు. స్టేషన్లో న్యాయమేమో గాని అక్కడికి వెళితే సర్వం కోల్పోక తప్పదనే భావన లో ప్రజలు ఉన్నారు.

### జిల్లా ఎస్పీ మణుగూరు ఠాణా పై దృష్టి సారించాలి

మణుగూరు పోలీస్ స్టేషన్ లో జరిగిన ఏసీబీ అధికారుల దాడులు సంచలనాన్ని రేకెత్తించాయి. బాధితులు ఏసీబీకి సమాచారం ఇవ్వకపోతే ఇంకా ఎన్ని ఘోరాలు జరిగేవో ఊహించుకోవచ్చని అంటున్నారు మేధావులు . కేసులు పెట్టాలన్న కేసుల నుండి తొలగించాలన్న పైసలు ఉంటే పనైపోతుంది అన్న చందంగా మణుగూరు పోలీస్ స్టేషన్ అవినీతి మరకలంటించారు. ఇప్పటికైనా స్థానిక మణుగూరు స్టేషన్లో ఎటువంటి అవినీతి జరగకుండా ఫ్రెండ్లి పోలీసింగ్ ను మెరుగుపరిచే విధంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజల నుండి విన్నపాలు వెల్లువెత్తుతున్నాయి.

# మమతలో అరుదైన ఆపరేషన్

మొదటి పేజీ తరువాయి





రోగి ప్రాణానికి ఎటువంటి ఆపద లేకుండా డాక్టర్ నైమిష మొవ్వా వారి వైద్య బృందం నైపుణ్యం తో విజయవంతంగా శస్త్ర చికిత్స చేసి, గడ్డను తొలగించారు. ఈ శస్త్ర చికిత్స అద్భుతమైన బృంద సమన్వయం, శస్త్ర చికిత్స నైపుణ్యానికి నిదర్శనమని వైద్యులు వెల్లడించారు. ఈ శస్త్ర చికిత్సను డాక్టర్ నైమిష మొవ్వా, డాక్టర్ ముద్రగడ ఇందు, డాక్టర్ హర్షిక, డాక్టర్ గీత, డాక్టర్ సుగ్గాల కిరణ్ కుమార్, డాక్టర్ కాటా శశాంక బృందం నిర్వహించింది.మీడియా సమావేశం లో మమత అస్పత్రి డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నరేన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అనురాధ, మెడికల్ సూపరింటెండెట్ బి. రామస్వామి, ఆర్ ఎం ఓ డాక్టర్ కె. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి



అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో సిపిఎం సర్వే నిర్వహించిందని ఇందులో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. ప్రధానంగా మంచినీళ్ళ సమస్యతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కిన్నెరసాని నీరు 15 రోజులకు ఒకసారి చుట్టం చూపున రావడంతో ఒక కిలోమీటర్ దూరం వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు వేసవికాలం వచ్చి ప్రజలు మంచినీళ్ల కోసం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అన్ని రకాల అర్హతలు ఉండి కొత్త పెన్షన్లకు దరఖాస్తులు చేసుకుంటే నేటికీ దరఖాస్తులు మంజూరు చేయకుండా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆయన ఆరోపించారు. కోతులు కుక్కల బెడద నుండి ప్రజలు భయభ్రాంతులకు గురవుతుంటే అవి కరిచి గాయాల పాలవుతున్న మున్సిపల్ అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదని ఆయన విమర్శించారు. మున్సిపల్ అధికారులకు ఇంటి పనులు వసూలు చేసి ఖజానా నింపుకోవడంలో ఉన్న ధ్యాస మున్సిపాలిటీ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. గృహజ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి కూడా జీరో కరెంట్ బిల్లు రావడం లేదని దీనినీ అధికారులు పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో ప్రజల దగ్గర దరఖాస్తులు తీసుకొని వార్డు సభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశారని కానీ నేటికీ లబ్ధిదారులను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు. అధికారులు రహస్యంగా లబ్ధిదారులు ఎంపిక చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అర్హులకు ఇల్లు కేటాయించుకున్న అన్యాయం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరిక చేశారు వార్డు సభల ద్వారానే లబ్ధిదారులు ఎంపిక జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన క్రమబద్ధీకరణ పట్టాల సమస్య పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ తమ రాజకీయ అధికారం కోసం ప్రచార కార్యక్రమంగా ఉపయోగించు కుంటున్నారు తప్ప చిత్తశుద్ధితో పట్టాల పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు క్రమబద్ధీకరణ పట్టాలు లేకపోవడం వలన ప్రభుత్వం పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిబంధన వలన ఇందిరమ్మ ఇంటి పథకానికి దూరం అవుతున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు డి వీరన్న సందుకూరి లక్ష్మి నందిపాటి రమేష్ టౌన్ కమిటీ సభ్యులు జునుమాల నగేష్. ఆలేటి శ్రీను. నాగకృష్ణ. సీనియర్ నాయకులు కే హెచ్ ప్రసాద్ .ఎన్ఎస్ రాజు .కొలిపాక వెంకటేశ్వర్లు. నాయకులు కుక్కల ముతేష్. శివ. గిరి. రమ. రామ్ చరణ్ .సాహేబి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రజతోత్సవ వేడుకలకు సన్నాహక సమావేశాలు



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మెజార్ న్యూస్ ) – రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర , మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం బి.ఆర్. ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు ఏప్రిల్ 27 ఆదివారం నాడు జరగబోయే బి ఆర్ ఎస్ 25వ రజతోత్సవ సభకు లక్ష్మీదేపల్లి మండలం నుండి కార్యకర్తలందరూ తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో శ్రీ కొట్టి వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దుఘర్ ఛైర్మెన్ అన్వర్ పాషా, ఆత్మకమితి మేజీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, మాజీసర్పంచ్ తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, కనకరాజు, కోళ్ల మోహన్, టీ ట్రైప్స్ మునీర్, రాజవరపు మురళి, బద్రు, బాలు, రాధాకృష్ణ, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శీను, చెర్ర వెంకన్న, శ్రీకాంత్ నాయక్, పెంచాల సంపత్, బాలకృష్ణ, సురేష్, లావుడియా వెంకటేష్, తరాల దాము, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుడ్య ప్రసాద్, హెూలీతండ రాజు, ఎదురుగడ్డ సురేష్, మెరుపు రమేష్, మెకానిక్ సురేష్, శ్రీను, పొగాకు వెంకటేశ్వర్లు , రేగళ్ల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతరనిగా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా అటవీశాఖ అధికారులు జిల్లాలో 50 శాతం పైగా అటవీ భూములు ఉన్నాయని, అడవిని నమ్ముకుని ఉన్న ఆదివాసి గిరిజనులకు అభివృద్ధి చెందేలా ఇప్ప, కరక్కాయ, వెలగా, ఉసిరి మరియు చింత మొక్కలను విస్తృతంగా నాటేలా అవగాహన చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి శరత్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కరంచంద్, ఎక్సైజ్ సీఐ జానయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని అన్నారుపాడు గ్రామ మాజీ సర్పంచ్ బానోత్ పద్మ హనుమా దంపతుల కుమార్తె మంజు శ్రీ రమేష్ ల వివాహ రిసెప్షన్ వేడుకకు వైరా నియోజకవర్గం శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వారి ఆతిథ్యం స్వీకరించి నవ వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి,బానోత్ విజయబాయి,జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలా నాయక్,వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నేకంటి సతీష్,రోకటి సురేష్,వేల్పుల నరసింహారావు,ధరవత్ రాంబాబు,హలవత్ రఘు,బాబు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజితోత్సవ సభకు స్వచ్ఛందంగా కదలిరండి

## ఇల్లందులో పార్టీ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 27న బిఆర్ఎస్ 25వ వసంతాల రజతోత్సవ సభ సందర్భంగా గురువారం నాడు ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవస్థాపకులు , మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం హరిప్రియ నాయక్, దిండిగాల రాజేందర్ లు మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన జరగబోయే మన ఇంటి పార్టీ 25 వసంతాల పండుగకు స్వచ్ఛందంగా తరలి కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా కోరారు. తెలంగాణ అనే పదాన్ని పలకడం నిషేధించిన సభ నుంచే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ గులాబీ పార్టీ అని, ఒకే ఒక్కడుగా పార్టీని స్థాపించి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు ఇది మా తెలంగాణ అని సగర్వంగా చెప్పుకునేలా చేసిన నాయకుడు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్అలాంటి గులాబీ జెండా పార్టీ 25 వసంతాలు పూర్తిచేసుకుని ఈ నెల 27న రజతోత్సవ పండగ జరుపుకుంటుందని అట్టి పండుగకు ప్రతి ఇంటి నుండి గులాబీ దండులాగా కదిలి, ఊరు వాడ ఏకమై, ప్రతి వాడ వాడలో గులాబీ జెండాని ఎగురవేసి స్వచ్ఛందంగా కదలి రావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి యువజన విభాగం ఆటో యూనియన్ విభాగం మహిళా విభాగం మండల కమిటీ టౌన్ కమిటీ , గులాబీ పార్టీ సైనికులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైనారు.

# అంగవైకల్య కుటుంబానికి చేయూత ఆపన్న హస్తం



**బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్ ) –** పుట్టుకతో అంగవైకల్యంతో బాధపడుతున్న దుమ్ముగూడెం మండలం పర్ణ శాల గ్రామపంచాయతీ పెద్ద బండి రేవు గ్రామానికి చెందిన సోయం రాము అనే వికలాంగుడికి గురువారం బుర్గంపాడు మండలం మోరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయంతో ఆపన్న హస్తం అందించారు. అంగవైకల్యంతో బాధపడుతున్న రాము తల్లి సావిత్రి అనారోగ్యంతో మరణించి తండ్రి సత్యం కరోనా సమయంలో మరణించడంతో తొడబుట్టిన అక్క సమ్మక్క అన్ని తానే ఆలనా పాలన చూసుకుంటుందని అలాంటి కుటుంబం కేవలం అంగవైకల్యంతో బాధపడుతున్న రాము కు నెల నెల వచ్చే పింఛన్ పైనే జీవనం సాగిస్తుండగా ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో చైయూత ట్రస్ట్ దృష్టికి రాగానే ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు.

### చేయూత ట్రస్ట్ సేవలు అభినందనీయం

బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్టు విద్య వైద్య రంగాలను ఎంచుకొని నిరుపేదలకు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు సాగటం తమ మండలమే కాకుండా ఇతర మండలాలు జిల్లాల వరకు వారి సహాయ సహకారాలు అభాగ్యులకు అందించేదాంట్లో చేస్తున్న సేవలకు అభినందనీయమని దుమ్ముగూడెం మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ అన్నారు. అంగవైకల్యంతో బాధపడుతున్న రాముని చూసి ఆయన చలించి పోయారు. చేయూత ట్రస్టు మంచి టీం తో పనిచేస్తుందని మంచి కార్యక్రమాలు చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చేయూత ట్రస్ట్ లాగే అంగవైకల్యంతో బాధపడుతున్న కుటుంబాన్ని మరి కొంతమంది దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి , గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గాది నర్సిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడులు కార్మిక హక్కులకు ఉరితాళ్ళు

## అమలును అడ్డుకునేందుకే మే 20న సార్వత్రిక సమ్మె

## సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి...



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ ):–** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మిక హక్కులకు ఉరితాళ్ళు వంటివని, వాటి అమలును అడ్డుకునేందుకే మేనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఈ సమ్మెను అన్ని రంగాలలో విజయవంతం చేయాలని సిఐటియు జిల్లాఅధ్యక్షులుకె.బ్రహ్మాచారి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. భద్రాచల పట్టణంలో సిఐటియు కార్యాలయంలో సిఐటియుపట్టణ11వ మహాసభ జరిగింది. బుధవారం జరిగిన సిఐటి 11వ మహాసభకువారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను లేబర్ కోడుల అమలు ద్వారా కేంద్ర మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తుందని విమర్శించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలలో కార్మికులకు అనుకూలంగా ఉన్న అనేక అంశాలను నూతనంగా తెచ్చిన లేబర్ కోడుల్లో కేంద్ర ప్రభుత్వం తొలగించిందని పేర్కొన్నారు. శ్రమ దోపిడీని తీవ్రతరం చేయడం, యాజమాన్యాలకు లాభాలు సమకూర్చి పెట్టడం, కార్మిక హక్కులను బలహీనపరచటమే లేబర్ కోడుల సారాంశంగా ఉందని కార్మిక సంఘాల నేతలు విమర్శించారు.లేబర్ కోడులు అమల్లోకి రాకముందే దేశంలోని బడా కార్పొరేట్ కంపెనీల అధినేతలు వారానికి 90 గంటలు పని ఉండాలని ప్రభుత్వం మీద ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. పని గంటల పెంపు కార్మికులను మరింత దోపిడీకి , అణిచివేతకు గురి చేస్తుందని ,మనిషి జీవన విధానాన్ని దెబ్బతీస్తుందని అన్నారు.ఇది దేశం ప్రగతికి తీవ్ర ఆటంకంగా మారుతుందని కార్మిక నేతలు పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో విడుదల చేసిన ఆర్థిక నివేదిక ప్రకారం దేశంలో కార్మికుల నిజ వేతనాలు తగ్గిపోయాయని, ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని నివేదిక తేట తెల్లం చేసిందని తెలిపారు. వేతన భద్రత, ఉద్యోగ భద్రత ,సామాజిక భద్రత కోసం సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం 26,000 అమలు చేయాలని ,అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలని, సంఘటిత అసంఘటిత రంగంలో సమ్మెను విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. సమ్మెకు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ప్రత్యక్ష మద్దతు ఉందని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఫెడరేషన్లు సమ్మెలో ప్రత్యక్ష భాగస్వామ్యంగా ఉన్నాయని తెలిపారు .నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో జాతి సంపద మొత్తాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు ప్రకృతి వనరులు, ప్రభుత్వ రంగం కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని దీన్ని ప్రతిఘటించేందుకే సార్వత్రిక సమ్మె చేస్తున్నామని సంఘాలు ప్రకటించాయి .ప్రభుత్వ రంగం బలహీన పడితే సామాజిక న్యాయానికి తూట్లు పడతాయని బలహీనవర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కనుమరుగవుతాయని కనుక గ్రామ గ్రామాన సమ్మె ప్రచారం విస్తృతంగా చేయాలని మహసభ నిర్ణయించిందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో గడ్డం స్వామి సంతోష్ అప్పారి రాము ప్రతాప్ ఎం వి ఎస్ ఎస్ నారాయణ రత్నం గుమ్మడి నాగరాజు రమాదేవి రమణ జాకీ వేణు చంటి శ్రీను రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు, ఓటములను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలి

## రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ కొత్వాల

## దంతెలబోర క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన కొత్వాల



**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )–** క్రీడాకారులు గెలుపు, ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర గ్రామంలో నాలుగు మండలాల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. గత 20 రోజులుగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా దంతెలబోర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో లిపాల్వంచ, బూర్గంపాడు, ములకలపల్లి, కుక్కునూరు మండలాల క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు. చివరి రోజు గురువారం ఫైనల్ పోటీలను కొత్వాల ప్రారంభించారు. అనంతరం మొదటి బహుమతి గెలుచుకున్న బూర్గంపాడు మండలం జట్టుకు 25 వేల రూపాయల నగదు, రెండవ బహుమతి గెలుచుకున్న ములకలపల్లి మండలం జట్టుకు 15 వేల రూపాయల నగదులి తోపాటు షీల్డులను కొత్వాల బహుకరిం చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడలను, క్రీడాకా రులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, గ్రామా స్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభతో గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లినిర్వాహకులు దంతెలబోర యూత్ నాయకులు పోలెబోయిన నాగరాజు, పోలెబోయిన కిరణ్, కొండబోయిన సతీష్, సొసైటీ, పెద్దమ్మతల్లి పాలకవర్గం డైరెక్టర్లు చౌగాని పాపారావు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్లి, పాల్గొన్నారు.

# సంజయ్ సింగ్వికి విప్లవ జోహార్లు

## మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చంద్ర అరుణ



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)–** మాస్ లైన్ (సిపిఐ ఎంఎల్ )కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు, ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టి యు సి ఐ) ఆలిండియా ప్రధాన కార్యదర్శి, ఎస్ సుప్రీం కోర్ట్ న్యాయవాది సంజయ్ సింగ్వి మృతి పట్ల పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్ర అరుణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ టెస్ట్ భవనంలో గురువారం నాడు జరిగిన సంతాప సభలో ఆమె మాట్లాడుతూ ముంబైలో కాన్సర్ వ్యాధితో క్యాన్సర్ వ్యాధితో సంజయ్ మరణించారనీ,ప్రముఖ విప్లవ కార్మిక నాయకుడని అలానే అంతర్జాతీయ వ్యవహారాల నిపుణుడు, ఐకార్ (ఇంటర్నేషనల్ కోఆర్డినేషన్ కమ్యూనిస్ట్ ఆర్గనైజషన్స్ అఫ్ రెవల్యూషనరీస్) సభ్యుడే కాక దాని ఆసియా కోఆర్డినేటర్ కూడా అని అన్నారు.గత 40 సంవత్సరాలుగా కామ్రేడ్ సంజయ్ కార్మికోద్యమంలో, విప్లవ ఉద్యమంలో ముఖ్య పాత్ర వహిస్తున్నారని, అనేక కార్మికుల కేసులు వాదించడమే కాకుండా, సంఘటిత రంగం కార్మికులను ఉద్యమ బాటన నడిపాడని అన్నారు. సంజయ్ మరణం భారత కార్మికోద్యమానికి, విప్లవ ఉద్యమానికి, ప్రత్యేకించి మాస్ లైన్ పార్టీకి తీరని లోటని,సోషలిజం, సంపూర్ణ స్వేచ్ఛా, స్వతంత్ర భారతవని కోసం పోరాట బాట ఎంచుకున్నాడని, నవ, సోషలిస్ట్ భారతా వని నిర్మాణం కోసం కలలు కన్నాడని అన్నారు. కాబట్టి ఆయన ఆశయాలు సాధించడానికి కృషి చేయడమే ఆయనకు అర్పించే నివాళని, ఈ సందర్భంగా ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తూ, ఆయన కుటుంబానికి సంతాపం, సానుభూతిని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి,ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు సంజయ్ చిత్రపటానికి పూలమాలతో జోహార్లు అర్పించారు ఈ కార్యక్రమంలో సంజీవ్, మహేష్ ,నందు, సదా, సంపత్ ,బాజీ, రాము, శ్యామ్, పేద్దులయ్య, బాలాజీ పాల్గొన్నారు.

# కారుణ్య ఆ నధాశ్రమం పిల్లలకు పుస్తకాలు పెన్నులు స్వీట్స్ పంపిణీ





**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):** భద్రాద్రిలో నిర్వహిచ బడుతున్న కారుణ్య అనాధ ఆశ్రమం లో విద్య నభ్యసిస్తున్న చిన్నారులకు స్వీట్ , పుస్తకాలు,పెన్నులు, నిత్యవసర వస్తువులు, లయన్ డాక్టర్ గొళ్ల భూపతి రావు చేతుల మీదుగా అందజేశారు.. ఈ సందర్భంగా డాక్టర్ గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ, భద్రాద్రి లో ఉన్న ఆశ్రమాలకు స్వచ్ఛంద సంస్థలకు తనవంతు గా సహాయం అందించడం నా బాధ్యత, మనం ఎంత ఎత్తు కు ఎదిగాము అనేది కాదు ఎంతమందికి పేదవారికి సహాయం అందించాము అనేది ముఖ్యం. ఇదే విధంగా భద్రాద్రి వాసుల కు పర్యావరణం పై కూడా అవగాహన కల్పిస్తూ మొక్కల పెంపకం వాటి అవశ్యకత మొదలగు విషయాలను ఎవరు అడిగినా కాదనకుండా అందించడం నా బాధ్యత గా తీసుకుని భద్రాద్రి ని హరిత భద్రాద్రి గా తీర్చి దిద్దాలని నేను చేస్తున్న ఈ కృషికి అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదేవిధంగా మొక్కలకు ఎవరైనా హాని తలపెడతే వారిని వదిలే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా తెలియ చేసారు. ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, గోళ్ల భూపతి రావు సేవాతత్పరులని అనాధ పిల్లలకు చేయూత అందించాలని వారి అభిమతం గొప్పదని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మంజుల రాణి, ఆశ్రమ నిర్వాహకులు సునీల్, కుమారి,రమ్య చిన్నారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలి





**కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ ) –** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు మండుటెండలో ధర్నా అనంత రం కలెక్టర్ సిసి కి ఐసీడీఎస్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ ప్రైమరీ పాఠశాలలో ఉన్న పిల్లలందరికీ మే నెల మొత్తం సెలవులు ఇచ్చి అతి చిన్న పిల్లలైనా వాడి కేంద్రాలకు ఇవ్వకపోవడం సరైనది కాదని పెద్ద పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు చిన్నపిల్లలు అంగన్వాడి కేంద్రాలకు ఎలా వస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బొగ్గు గనుల ప్రాంతం విపరీతమైనటువంటి ఎండలు ఇప్పటికే 43డిగ్రీలకు పైగా ఎండలు కొడుతున్న పరిస్థితి ఉంది పైగా అంగన్వాడీ కేంద్రాల్లో కరెంటు లేదు ఫ్యాన్లు లేవు సరైన సౌకర్యలు అంగన్వాడీ కేంద్రాలు లేవు సరైనటువంటి మౌలిక వసతులు లేకుండా అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను తీసుకొచ్చేది యెట్లా అని ఆపేదెట్లాని అంగన్వాడీలు ఆందోళన చెందుతున్నారనీ అన్నారు ఎండల తీవ్రత వల్ల. పిల్లలకు ఏమైనా జరిగితే ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు .తక్షణమే ప్రభుత్వం మే నెల మొత్తం టి హెచ్ ఆర్ ఇచ్చి టీచర్స్ హెల్పర్స్ ఇద్దరికి ఒకేసారి మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని కమిషనర్ గారికి మంత్రి సీతక్క గారికి వినతి పత్రాలు ఇచ్చామని వారు స్పందించకపోవడంతో గురువారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ లో ముందు ధర్నా కార్యక్రమం చేపట్టామని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే మే నెల మొత్తం టీచర్ హెల్పర్ ఒకేసారి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి రాష్ట్ర కమిటీ సభ్యులు విజయశీల, అంగన్వాడి జిల్లా ఆఫీస్ బేరర్స్ కళావతి, రాధా కుమారి, రాజ్యలక్ష్మి, హేమలత, కృష్ణవేణి, సావిత్రి, లక్ష్మి, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



### సింగరేణి కాంట్రాక్టర్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం విడనాడాలి

### బి ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు

**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)–** ఎన్నికల ముందు కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బి ఎం ఎస్ అనుబంధ సింగరేణి కోల్మెన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ఇనుపనూరి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం బిఎంఎస్ ప్రధాన కార్యాలయంలో ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని డిమాండ్ చేసినారు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచకుండా,18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని అంశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం విడనాడాలని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రములో ప్రభుత్వం మారి సంవత్సరం దాటిపోయినప్పటికీ కనీస వేతనాలను జీవోలను రివైజ్ చేయలేదని దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు అరకొర వేతనాలతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కనీస వేతనాలు జీవోలను రివైజ్ చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా చట్టబద్ధంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను సింగరేణి యాజమాన్యం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఇఎస్ఐ ఖాతాలలో డబ్బులను చెల్లించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని, సీఎం పీఫ్ పాస్బుక్కులను అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, గుర్రం సృజన్, పిట్టల రాజశేఖర్, మంద అజయ్, భాగ్యలక్ష్మి, మాధురి, మానస, శేష సాయి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తాటి...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇనపనూరి ముత్తయ్య– సుగుణ దంపతుల చిన్న కుమారుడు బాలాజీ వివాహ రిసెప్షన్లో గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాయకులు చల్లా రమేష్, ఇనపనూరి రాంబాబు, తదితరులున్నారు.



# ఉగ్రవాదుల దాడి కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే - డాక్టర్ నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** జమ్మూ పహల్గంలో పర్యటకులపై ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు .కాశ్మీర్లోని పహల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యం అని, గతంలో ఆర్టికల్ 370 నోట్ల రద్దీతో ఉగ్రవాదము అణచివేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు . ఇంటిలియన్స్ వ్యవస్థ ఏం చేస్తుందని స్విట్జర్లాండ్ గా పిలువబడే పహాలాగహం పర్యాటక కేంద్రాన్ని వేలాదిమంది పర్యాటకులు వస్తారని తెలిసిన కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని నయీం ఖురేషి వ్యక్తం చేశారు. ఈ తీవ్రవాద దుర్ఘటనలో మరణించిన 28 మంది కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ గాయపడిన 17 మంది త్వరగా కోలుకోవాలని అల్లాను ప్రార్థిస్తూ ఈ దాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలని ఉగ్రవాదాన్ని అణిచివేయాలన నయీమ్ ఖురేషి తన ఆవేదన వ్యక్తం చేశారు.

# అడవులు జీవకోటికి ప్రాణవాయువు విజిలెన్స్ డిఎఫ్ఓ ముకేందర్ రెడ్డి

### అడవుల సంరక్షణ అందరి బాధ్యత

### అటవీ జంతువును వేటాడిన చంపిన కఠిన చర్యలు





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** అడవులు జీవకోటికి ప్రాణవాయువుని ఇస్తాయని వాటిని సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని హైదరాబాద్ విజిలెన్స్ డిఎఫ్ఓ ముకేందర్ రెడ్డి అన్నారు. గురువారం చంద్రుగొండ రేంజ్ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతాన్ని , అటవీ ప్లాంటేషన్లను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి మండలాల పరిధిలో ఉన్న అటవిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రేంజ్ సిబ్బంది పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో వింత వింత వ్యాధులతో ప్రజలకు ప్రాణవాయువు దొరక్క నిండు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. ఇటీవల కాలంలో కరోనా వైరస్ ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న గ్రామాలు, పట్టణాలు, ఇలాంటి వైరస్ ఎక్కువ శాతం వ్యాపించకుండా ప్రజలకు ప్రాణవాయువు అందించిందన్నారు. అలాంటి అడవులను సంరక్షించుకోవడం వల్ల రాబోయే తరానికి కూడా వారికి మనం ఓ మంచి భవిష్యత్తుని ఇవ్వ కలుగుతామన్నారు. అటవీ ప్రాంతంలో ఎట్టి పరిస్థితిలో కూడా నిప్పుకు కారణమయ్యే వస్తువులతో వెళ్ళరాదన్నారు. అటవీ జంతువులను వేటాడిన చంపిన కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, అడవి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల వ్యాప్తంగా ఉన్న 10 పంచాయతీ కార్యాలయాల్లో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించి పంచాయతీరాజ్ దినోత్సవం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మర్రిగూడెం అబ్బుగూడెం గ్రామసభల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ సీఈవో బి నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఈ చంద్రమౌళి పాల్గొని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ షాబ్నా, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలను సన్మానించిన బండారు

**మధిర సూర్య మేజర్ న్యూస్**



మార్కెట్ గోడౌన్ ను పరిశీలించడానికి వచ్చిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ను గురువారం మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మధిర మార్కెట్ కమిటీ కొత్తగా ఏర్పాటు అయ్యాక తొలి సారిగా విచ్చేసిన రాయల నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని కుడా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చంద్రశేఖర్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెజెండ్ల సాయి కుమార్,షేక్ జానీ భాషా, మార్కెట్ డైరెక్టర్ అనుమోలు వెంకటేష్, చోప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు,షేక్ ఫారుక్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి ప్రాణం విలువైనది - శాంతికై మన కంఠం కలుపుదాం-ఎమ్మెల్యే మట్ట దంపతులు

**- పహల్గాం జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదులను ఖండేస్తూ నిరసన...**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



జమ్మూకాశ్మీర్ పహల్గామ్ లో నరరూప రాక్షసులు పాకిస్థాన్ ఉగ్రమూకలు సృష్టించిన మారణకాండ ను నిరసన వ్యక్తం చేస్తూ సత్తుపల్లి శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టారాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టాదయానంద విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో సత్తుపల్లిలో సర్వ మతాల వారితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జై భారత్.. జై జై భారత్ ... హిందూ ముస్లిం... క్రిస్టియన్ భాయ్ భాయ్ అంటూ మూడు రంగుల జాతీయ.పిక్కలిల్లేలా వేలాదిమంది ప్రజలు పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాత సెంటర్ నుంచి బస్టాండ్ రింగ్ సెంటర్ వరకూ భారీగా కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సమైక్యత ర్యాలీని ఉద్దేశించి సర్వ మతాలు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదం నశించాలి మానవత్వం వర్ధిల్లాలి అని దేశంలో మతకల్లోలాలు సృష్టించాలని, దేశ సార్వభౌన్నోత్యాన్ని దెబ్బతీయాలని, దేశాన్ని ముక్కలు చేయాలని పాకిస్తానీ ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని వారి ఆటలు సాగవని మేమంతా భాయ్ భాయ్ అంటూ జీవనం సాగిస్తామని జమ్మూ కాశ్మీర్లో మారణ హోమం సృష్టించిన ఉగ్ర మొక్కలను తక్షణమే బంధించి ఈ మారణ హోమానికి కారణమైన వారిని వారి వెనకాల ఉన్న వారిని శిక్షించాలని ఏకకంఠంతో పిలుపునిచ్చినారు .ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం సోదరులు, హిందువులు ,క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గురువుగా మారిన కలెక్టర్

**-వ్యవసాయ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**





మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు సదస్సు కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ సందర్శించారు. ఒకవైపు ఎండ తీవ్రత వలన టెంట్ క్లాతు క్రింద ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ఉక్కపోతతో కొంత ఇబ్బంది పడిన ఓపికగా వ్యవసాయ విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రతి ఎక్స్పరిమెంట్ను అడిగి తెలుసుకోవటమే కాకుండా క్షేత్రస్థాయిలో రైతులకు చేరటానికి, రైతులను మరింత చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి ఆలోచించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.పుట్టగొడుగుల పెంపకం,తేనెటీగల పెంపకం ఎంతో లాభసాటిగా ఉన్న వాటి ఉత్పత్తులను మార్కెట్లో సేల్ చేసే విధానం తెలియకపోవటం వలన చాలామంది రైతులు శ్రద్ధచూపలేకపోతున్నారని,క్రింది స్థాయి రైతులకు పండించిన పంటలకు మార్కెటింగ్ విధానాన్ని కూడా తెలియజేయాలని ఆయన గురువులా మారి వివరించారు.

# పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య - ఎమ్మెల్యే రాగమయి

**- సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పద్మశ్రీ వనజీవి రామయ్య పర్యావరణ ప్రేమికుడని ఆయన స్ఫూర్తితో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు మనమందరం కట్టుబడి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయ ానంద అన్నారు. పెనుబల్లి మండలం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య సంతాప సభ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామయ్య స్ఫూర్తితో కార్యాలయంలో ఎమ్మెల్యే రాగమయి వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వనజీవి రామయ్య గొప్ప మానవతా వాది అని తన జీవితంలో కోటి మొక్కలు నాటిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణకు ఆయన చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో అన్నపూర్ణ, తాసిల్దార్ గంట ప్రతాప్, పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర్లు, చీకటి రామారావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజు బోయిన కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, అలుగ ోజు చిన్న స్వామి, చీకటి చిన్న నరసింహారావు, పసుమర్తి విశ్వనాథ్, మేక తొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, పోతురాజు కిషోర్, వంకాయలపాటి పవన్ కుమార్, మామిళ్ళ సత్యనారాయణ, వంగ నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఆళ్ల నరేంద్ర, మల్లెల రాజా, గోదా చెన్నారావు, పాల్గొన్నారు.

# సమ సమాజం కోసం కులగనన చేసిన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ

**-ఖమ్మం నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**




**సూర్య ప్రతినిధి ఖమ్మం**

గత సంవత్సన్నర కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ అధినాయకుడిగా 4400 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు రాష్ట్రంలో బడుగు బలహీనత వర్గాలకు దక్కాల్సిన వారిని మెరుగు పరిచే పథకాలు దక్కడం లేదు అందుకే కులగణన జరగాలి అంబేద్కర్ సూచనల మేరకు రాజ్యాంగాన్ని అనుసరించి అందరూ సమానమైన హోదాలో ఉండాలి అని కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రంజై బాపు, జై భీం, జై సంవిధాన్ ఖమ్మం నియోజక వర్గంలో కార్యక్రమాలు చేశాంరేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన 14 నెలల్లో చేసిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రం చేయలేదుసన్న బియ్యం ఇస్తామని చెప్పి వాటిని అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మంచి ప్రజల్లోకి తీసుకుని వెళ్లకపోతే ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ హెచ్సీయూ పరిధిలో ఉన్న భూమిని గత ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తికి ధారాదత్తం చేస్తే సుప్రీం కోర్టు తో కొట్లాడి భూమిని తీసుకుని వస్తె ప్రతి పక్షాలు దాని పట్ల చెడును ప్రచారం చేస్తున్నాయిసీఎం రేవంత్ రెడ్డి జపాన్ వెళ్లి 12 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెలంగాణ రాష్ట్రానికి తీసుకుని వచ్చారుపెట్టుబడుల తో రాష్ట్ర నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించారుసీఎం ఇంట్లో ఏ బియ్యం తింటారో అదే బియ్యం రేషన్ కార్డు లబ్ది దారులకు అందిస్తున్నారుజై బాపు జై భీం జై సంవిధాన్ పేరుతో అభివృద్ధి పనుల గురించి, సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకుని వెళ్తున్నాం ఎన్ని పెళ్ళిళ్ళు జరిగిన కళ్యాణ లక్ష్మి ఇస్తున్నాం, ఎంతమంది ఆసుపత్రి పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ ఇస్తున్నాంసీతమ్మ ప్రాజెక్ట్ కు ఈ రోజు క్లియరెన్స్ ఇచ్చారు, ఈ ప్రాజెక్ట్ వలన 7 లక్షల ఎకరాలకు సాగు చేయొచ్చుమీనాక్షి నటరాజన్ నిజాయితీ కలిగిన మనిషి, ఆమెను రాహుల్ గాంధీ ఏరి కోరి మన రాష్ట్రానికి పంపించారుడివిజన్ అధ్యక్షులు పని చేయకపోతే వాటిని తొలగించే అధికారం జిల్లా అధ్యక్షుడికి ఉందిపంచాయతీ ఎన్నికలు మంత్రి ప్రకటించారుజై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమం మండలంలో 37 పంచాయతీలు ఉన్నాయి, కానీ 5 పంచాయతీల్లోనే చేశారు, ఇంకా 35 పంచాయతీ లు చేయాలి డివిజన్ లలో జరిగే అభివృద్ధి పనుల గురించి లిస్ట్ తీసుకుని వాటిని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళండిఖానాపురం చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు 250 కోట్లతో అభివృద్ధి చేపట్టాం రోడ్డు వెడల్పు ఉంటే అక్కడ అభివృద్ధి జరుగుతుంది, రోడ్డు వెడల్పు లో ఇల్లు కోల్పోయిన పేదలకు ఇల్లు కట్టించి ఇద్దాంప్రజలు అడిగేది ఇళ్లు, రోడ్డు, నీళ్లు అవి ఇస్తే చాలు మీకే మంచి పేరు వస్తుందిఅధికారులు ఎవరికైతే ఇల్లు మంజూరు చేశారో వారికి ఇల్లు ఉందని మీకు తెలిస్తే ఆ పేరును తొలగించి ఇల్లు లేని వాడికి ఇల్లు ఇవ్వండి పేదవాళ్లు అయితే వాళ్ళు





ఉండే ఇల్లు ఫోటో తీసుకుని రండిఅప్పుల్లో ఉన్న రాష్ట్రం, వడ్డీలు 6 వేల 500 కోట్లు కడుతున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం పట్టుదలతో పని చేయండి మీ పరువును కాపాడే బాధ్యత పార్టీది నియోజక వర్గంలో మంచి ర్యాలీ చేద్దాం సుమారు 10 వేల మందితో చేద్దాంమండల అధ్యక్షుడు పార్టీ ఇచ్చిన పని చేయకుండా బడులు కావాలి, గుడులు కావాలి అంటే ఇవ్వడం కుదరదు బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీ తప్పుకునేలా చేయాలని రా హుల్ గాంధీ, సోనియా గాంధీ లపై లేని కేసులు బనాయించారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలి అంటే క్రమశిక్షణ, క్యారెక్టర్ ఉండాలి అని మంత్రి తుమ్మల గారు అన్నారు ఈ కార్యక్రమములో గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారయణ ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజా , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతు రావు , వైస్ చైర్మన్ తల్లడ రమేష్ ,సాదు రమేష్ రెడ్డి గారు, కామర్తపు మురళీ , ఖాదర్ బాబా , బాలగంగాధర్ తిలక్ ,జిల్లా మహిళా అధ్యక్షులు దొబ్బాల సౌజన్య , ఖమ్మం నగర కార్పొరేటర్లు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్యదర్శులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్యదర్శులు ఖమ్మం నియోజకవర్గ ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గాంధేయవాద ఐక్య ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం..::




-డాక్టర్.కూరపాటి, డాక్టర్ కేవీకె., కవి.సీనియర్ జర్నలిస్ట్ ప్రసేన్.

-మైనారిటి హక్కుల సాధన కోసం... హమ్.. సబ్... ఏక్... హై...

-దేవుడి మాన్యాలైన వక్ఫ్ భూములపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం తగదు..

-ప్రభుత్వ ఏర్పాటు, అధికార పీఠ అధిరోహణ కృషికి దిశగా ముస్లిం మైనారిటీల పాత్ర కీలకం.,,

ముస్లింలకు ఫలాలు శూన్యం..::రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాధిక్ అలి.

-Dr.B.R.అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా మా సంఘ కార్యక్రమాలు...

-ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం దశల వారి ఉద్యమ కార్యాచరణ....

-.సయ్యద్ సాధిక్ అలి అధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నేతల సన్నాహక సదస్సులో వక్తలు..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ వరంగల్ క్రాస్ రోడ్ లో మా కాంప్లెక్స్ లో మైనారిటీ హక్కుల సాధన జరగాలంటే గాంధేయవాద ఐక్య ఉద్యమాలతోనే సాధ్యం అని వక్తలు ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ కేవీ కృష్ణారావు, ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ ప్రసేన్, రూరల్ సీ.ఐ. రాజు అన్నారు.. బుధవారం ఖమ్మం సంఘ కార్యాలయంలో జరిగిన నాలుగు మండలాల సన్నాహక సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.. మైనారిటీల హక్కుల సాధన, వక్ఫ్ భూముల సవరణ చట్ట%శీ% రద్దు అంశాలలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ గాంధేయ మార్గంలో శాంతియుతంగా ఉద్యమిస్తూ.. హక్కులను సాధించుకునే దిశగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక కృషి చేస్తుందని అందుకు తమ సలహాలు సూచనలతో పాటు సహాయ సహకారాలను అందిస్తామని వారన్నారు..గడ్డిపోచలను మోకుతాడు వలె...దృఢంగా మన ఐక్యతకు నిదర్శనంగా నిలవాలనివారుఆ కాంక్షించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ వేదిక కార్యక్రమాల నిర్వహణ ఉండటం అభిన%శీ%దనీయమని వారు ఉద్ఘాటించారు..వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు చట్టంను కేంద్రం తక్షణమే రద్దు చేసుకోవాలని వారు కేంద్రాన్ని కోరారు.. సమస్యల పరిష్కారం కోసం బహు జనుల%శీ%తా ఈ వేదిక ద్వారా తమ గళాన్ని స్వరాన్ని శాంతి మార్గంలో వినిపించాలని సూచి%శీ%చారు..అనంతరం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాధిక్ అలి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పరిధిలో గల పలు సమస్యల పరిష్కారం, ముస్లిం మైనారిటీల ఆత్మ గౌరవ రక్షణ కోసం దేశవ్యాప్త శాంతి ఉద్యమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా తమ సంఘం పనిచేస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.. కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమ పథకాల అమలు, పథకాల ప్రవేశంలో సవతి తల్లి ప్రేమను చూపుతుందని ఆయన విమర్శించారు.. ముస్లిం మైనార్టీలకు చెందిన సంక్షేమ పథకాలలో సబ్ ప్లాన్ ను కేటాయిస్తే... ముస్లిం మైనార్టీల కోసం నిధులు కేటాయించ బడతాయని, ఆ నిధులు దారి మళ్లే అవకాశం ఉండదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం మైనార్టీలకు చెందిన ముస్లిం కార్పొరేషన్ సంస్థలకు నిధులు కేటాయిస్తే ముస్లిం మైనార్టీల ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు..అదేవిధంగా ముస్లింలకు చెందిన వక్ఫ్ భూములు (దేవుడి మాన్యాలు)లను ముస్లిం మైనార్టీల నుంచి లాక్కునే హక్కు కానీ, ముస్లిం మైనార్టీలకు చెందిన ఈ వక్ఫ్ భూములలో ముస్లిమేతరులను సభ్యులుగా చేరుస్తూ తీసుకునే నిర్ణయాలు కానీ ముమ్మాటికి సరికాదని హెచ్చరించారు.. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించక ముందు నుంచే రాజులు, దేవుడు మాన్యాల పేరుతో హిందువులు సైతం దేవాదాయ భూములుగా పీర్ల చావిడికి, దర్గాలకు మసీదులకు భూములను ధారాదత్తం చేశారని ఆయన గుర్తు చేశారు..వక్ఫ్ భూములు ఏ ప్రభుత్వానికి చెందిన భూములు కావని, వక్ఫ్ భూములలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం తగదని ఆయన



హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములకు చెందిన సవరణ చట్టంను తక్షణమే రద్దుచేసి ముస్లిం మైనార్టీల ఆత్మ గౌరవంను కాపాడే విధంగా కృషి చేయాలని సూచించారు..భారతదేశ వ్యాప్తంగా ఏ పార్టీ నేత అయినా అధికార పీఠాన్ని అధిరోహించాలంటే ముస్లిం మైనార్టీల కృషితోనే సాధ్యం అయిందని, అన్నా రు.. కానీ శ్రమ తప్ప ఫలాలు మాత్రం ముస్లిం మైనారిటీలకు దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. .అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాలుగు మండ లాల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులకు ఆయన శాలువాలు జ్ఞాపకా లతో ఘనంగా సత్కరించారు.. అనం తరం నూతనంగా నియమి తులైన కమిటీ నేతలు సాదిక్ అలిని శాలువాతో ఘనంగా సత్కరించారు..ఈ సన్నాహక సదస్సులో పలు మండలాల అధ్యక్షులు నేలకొండపల్లి అధ్యక్ష,కార్యదర్శులు సుభాని మియా, అహ్మద్ మియా, మండల అధ్యక్ష కార్యదర్శులు తిరుమలాయ పాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ సైదా సాహెబ్, ఎస్కే సుభాన్, ఖమ్మం రూరల్ మండలం అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ గౌస్ పాషా, షేక్ హుస్సేన్, కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ సైదా పాషా, మహమ్మద్ రషీద్ మౌలానా, పాల్గొన్నారు.. సదస్సులో ప్రసంగించిన వారిలో డాక్టర్ నజీరుద్దీన్, హుస్సేన్, మౌలానా యాసిన్, ఆలీ%శీ% ఆరిఫ్, గౌస్, ఖాసీం, జబ్బార్, రఫీద్, ఇబ్రహీం ఖాన్, వున్నారు. ఈ సదస్సులో నాయకులు ఖాజామియా, అబ్దుల్, సోందుమియా, ఇబ్రహీం, హుస్సేన్, లతీఫ్, మౌలానా సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# 32 సంవత్సరాల తర్వాత ఆదర్శ ఉపాధ్యాయుల అపూర్వ సమ్మేళనం

## -సమాజంతో మమేకం కావాలి

## -పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువుల సందేశం

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం డైట్ లో 32 సంవత్సరాల తర్వాత ఆనాడు చదువుకున్న ఛాత్రోపాధ్యాయులు నేడు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి గురువులతో పాటు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో పనిచేస్తున్నటువంటి పలువురు ఉపాధ్యాయులు హాజరైనారు. డైట్ కళాశాలలో తాము చదువుకున్న మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ పూర్వస్మృతులను గుర్తు చేసుకుంటూ, ఉపాధ్యాయులుగా తాము సాధించిన విజయాలను, వ్యక్తిగత విషయాలను మిత్రులతో పంచుకుంటూ ఉల్లాసంగా గడిపారు. సరస్వతి ప్రార్థనతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమతోపాటు విద్య నభ్యసించి నేడు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న డాక్టర్ కే మల్లేశం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తమకు చదువు చెప్పిన గురువులు తోటి మిత్రులు కొంతమంది చనిపోగా రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి సంతాపం ప్రకటించారు. అప్పటి గురువులు ప్రిన్సిపాల్ బాలయ్య,రాంప్రసాద్, రాజేశ్వర రావు, వజ్రయ్య, సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణ, బసవరాజు, విష్ణుమూర్తి ఈ కార్యక్రమంలో హాజరై తమ సందేశాలను వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992 93 లో టిటిసి విద్యను అభ్యసించి నేడు ఆదర్శ ఉపాధ్యాయులుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన ఉపాధ్యాయులందరూ తమ విద్యార్థులే కావడం గర్వకారణంగా ఉందన్నారు. పేద బడుగు బలహీనవర్గాల ప్రజల పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వస్తున్నందున వారిని తమ పిల్లలుగా భావించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ వారి భావి జీవితానికి చక్కని పునాదులు వేయాలని సూచించారు. అనంతరం బ్యాచ్ విద్యార్థులందరూ తమ గురువు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, భాస్కర్, బైరెడ్డి వెంకటరెడ్డి, హరిత, సుజాత, అంకం శ్రీనివాస్, ఆర్ లక్ష్మణరావు, రాజ నరేష్ జి వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీనివాస్ బుచ్చి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులు సంఘం నూతన కమిటీ ఎన్నిక

## -అధ్యక్షులు గా వేల్పుల రవి బాబు, -కార్యదర్శిగా షేక్ మహబూబ్ అలీ ఎన్నిక

## -వీరి నూతన కమిటీ ఎన్నిక పై పలు కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 24 :**



పట్టణంలో పుల్లయ్య బంజరు రోడ్ ఎల్లంకి ఎస్టేట్ లో గల మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యాలయంలో గురువారం భవన నిర్మాణ కార్మికులు సంఘం నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక లో ఏర్పాటు చేసిన సమావేశంలో కప్పల బంధం గ్రామానికి చెందిన వేల్పుల రవిబాబు ని మండల భవన నిర్మాణ కార్మికులు సంఘం నూతన అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా మల్లాది బసవయ్య మోర్తాల పిచ్చిరెడ్డిని పట్టణంలో గల పుల్లయ్య బంజరు వీధిలో గల షేక్ మహబూబ్ అలీ ని జనరల్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం అధ్యక్షులు రవిబాబు మీడియాతో మాట్లాడుతూ మండలంలో భవన నిర్మాణ కార్మికులు సంఘం ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే విధంగా చూస్తానని కార్మికులు కూలి రేట్లు మే మొదటి వారం నుండి యూనియన్ నియమ నిబంధనలు ప్రకారంగా కూలీ వ్యక్తికి రూ 700 రూపాయలకు గాను మేస్త్రి కి రూ 900 చొప్పున ఇవ్వడం జరుగుతుందని రవిబాబు తెలిపారు అంతే కాకుండా ప్రతీ కార్మికునికి ప్రభుత్వం నుండి ఏమైనా రాయితీలు ఉంటే అట్టి వాటిపై నా వంతు తప్పకుండా కృషి చేస్తానని అన్నారు అందులో బాగంగా కోశాధికారిగా రాందాస్ మల్లికార్జునరావు ఆర్గనైజర్ సెక్రటరీగా మేకల రాజ జాయింట్ సెక్రటరీగా అల్లు ఆశీర్వాదం గౌరవ సలహాదారులు గా ఎస్కే జానీ ఉప్పు నరసింహారావు ఎండి హనీఫ్ పొన్నం కృష్ణ ఎస్కే లాల్ మహమ్మద్ వడ్రానపు సత్యం కార్యవర్గ సభ్యులుగా ఖమ్మం పాటి చిన్న వెంకటేశ్వర్లు ఎక్కిరాల వెంకటరత్నం చెన్నారావు పగడాల నాగేశ్వరరావు ప్రకాష్ రెడ్డి సోడాబత్తుల రంగయ్య నరసింహారావు ఉన్నారు వీరి ఎన్నిక పట్ల మండలంలో పలు కార్మిక సంఘాల వారు వారికి హర్ష వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ట్రాలీ ఆటో బోల్తా

## - దంపతులకు తీవ్ర గాయాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జొన్నలగడ్డ మోహన్ రావు, భార్య వెంకటమ్మ తమ సొంత ట్రాలీ ఆటోలో పొలం దగ్గరకు వెళ్లి పొలం పనులు చూసుకుని ఇంటికి వస్తుండగా ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న108 సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

## - ఎమ్మెల్యే కోరం కనకయ్య.

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



రైతులు ప్రభుత్వధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు . గురువారం మండల కేంద్రమైన కామేపల్లి లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు యాసంగిలో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కామేపల్లి పిఎసిఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గబ్రు నాయక్, భాసింగ్ తాసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, ఏవో తారా దేవి, సీఈఓ నాగయ్య, రైతులు పాల్గొన్నారు.

# దాన్యం గోడౌన్ లను తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

నియోజకవర్గం పరిధిలోనిమధిర మండలం దెందుకూరు,బోనకల్ మండలం చిరునోముల బియ్యం గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి గోదాముల్లో ఉన్న సన్న బియ్యం నిల్వలను గోడౌన్ల సామర్థ్యం తో పాటు హమాలీలు సంఖ్య లాంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆయన తోపాటు పాల్గొన్నారు. అనంతరం చిరునోముల గోడౌన్ ప్రాంగణంలో నేరేడు మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెజెండ్ల సాయి కుమార్,షేక్ జానీ భాషా, మార్కెట్ డైరెక్టర్ అనుమోలు వెంకటేష్, చో పుక్కట్లపాలెం మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు,షేక్ ఫారుక్,తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి

## -ఈ నెల 29 న ఖమ్మం రూరల్ ఎం పి డి ఓ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## -సి పి ఎం పార్టీ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి పిలుపు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని పరిష్కారం కోసం ఈ నెల తా 29 న ఖమ్మం రూరల్ ఎం పి డి ఓ కార్యాలయం జలగం నగర్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఊరాడి సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు ఈరోజు కామంచికల్ గ్రామంలో పార్టీ మండల కమిటీ సమావేశం నందిగామ కృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి అమలు చేయకపోగా ఒక్క బస్సు సౌకర్యం మాత్రమే ఏర్పాటు చేయటం జరిగింది మిగతా ఐదు గ్యారంటీలను ఖజానాల లో డబ్బులు లేవు అని చేతులెత్తేసింది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ను గుర్తించి రైతుబంధు రైతు భరోసా రుణమాఫీ వ్యవసాయ కూలీలకు 2500 భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12000 వీటిని వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు .మే ఒకటో తేదీన మండలంలోని మేడే దినోత్సవం అన్ని గ్రామాలలో ర్యాలీ నిర్వహించి ఎర్రజెండాలు ఎగరవేయాలని కోరారు సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద్ర




ప్రసాద్ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నెకంటి సంగయ్య సుమతి ప్రతాపనేని వెంకటేశ్వర్లు రంజాన్ వడ్లమూడి నాగేశ్వరావు మండల కమిటీ సభ్యులు ఏటుకూరి ప్రసాద్ భుక్య నాగేశ్వరావు కొండం కరుణాకర్ మడిపల్లి వెంకన్న కారుమంచి గురవయ్య కొప్పుల ఉపేందర్ అరవపల్లి శ్రీను పాపిట్ల సత్యనారాయణ చావా నాగేశ్వరావు చామకూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు ప్రాధాన్యం కల్పించాలి.. అన్నారపు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న రజకులు (సాకలి) కులవృత్తి చేసుకొని జీవిస్తున్నారే తప్ప ఆర్థికంగా రాజకీయంగా చాలా వెనకబడి ఉన్నారని స్థానిక ఎన్నికల్లో రజకుల కు రాజ్యాధికారం అవకాశం కల్పించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి అన్నారావు వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సూర్య ప్రతినిదితో అన్నారపు మాట్లాడుతూ...ప్రభుత్వాలు ఎన్నో మారినా రజకుల బ్రతుకులు మారలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రజకుల జీవితాలకు భరోసా వస్తుందని భావించి తెలంగాణ సాధన పోరాటంలో మా వంతు కృషి చేసిన బీసీ కులలో పోల్చుకుంటే రజకులకు వచ్చే అవకాశాలు చాలా తక్కువని తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు రజకులకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చినాక మొండి చెయ్యి చూపిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేలు చేసే విధంగా ఉండాలనీ వృత్తిలో బాగంగా ప్రమాద శాతా చనిపోయిన వారికి 5లక్షల ఎక్స్‌గ్రేస్ తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో చాలా చోట్ల రజకులపై బహిష్కరణలు, దాడులు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలని ప్రభు త్వాన్ని కోరారు. రజకులకు జిల్లా సంక్షేమ కమిటీలు ఏర్పాటు చేయాలనీ,రాష్ట్రంలో వున్న సొసైటి ల ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి అమరులైన స్వర్గీయ చాకలి ఐలమ్మ వంశకుల%శ్% మా జాతి గుర్తింపు చేస్తూ అభివృద్ధి కోసం రజక ఫెడరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ ని వెంటనే నియమించాలనీ రాజీవ్ వికాసం లో లోన్లు మంజూరిచేసి ఆదుకోవాలని కోరారు.అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన రజక వృత్తిదారునికి పింఛన్ ఇవ్వాలని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# యస్.బి.ఐ.టి. లో నేడు జాతీయ స్థాయి ఆరోహన్ టెక్నికల్ సింపోజియం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




ఈ నెల 25వ తేదీన ఆరోహన్ 2025 పేరుతో యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియంను నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా యస్.బి.ఐ.టి విద్యార్థులతో పాటు ఖమ్మం జిల్లాలోని ఇతర విద్యార్థులకు సాంకేతిక పోటీలైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్, స్లైడ్ డెక్, కోడింగ్ క్లబ్, టెక్నికల్ క్విజ్తో పాటు ట్రెజర్ హంట్, ఫ్రేమ్వర్క్స్, స్నాప్ షాట్ మొదలగు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్ ప్రదర్శన కూడా ఏర్పాటుచేసారని తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయటానికి, వారు సాంకేతిక అవగాహన పెంపొందించుకోవటానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

# 2013 భూసేకరణ చట్టప్రకారం నష్ట పరిహారం చెల్లించాలి



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

మున్నేరు కాంక్రీటు గోడ నిర్మాణం కోసం ఖమ్మం అర్బన్ వున్నటువంటి మా ఇండ్లకు, ఇంటి ప్లాట్లకు, భూములకు నష్టపరిహారం (2013 భూసేకరణ చట్టప్రకారం చెల్లించాలని బాధితులు కోరారు. ఈ మేరకు భూ నిర్వాసితులందరూ గురువారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి నీ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లిక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 25 ఏప్రిల్ 2025

# భూ భారతి చట్టంతో రైతు భూ సమస్యలకు పరిష్కారం

**-భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న భద్రాద్రి కలెక్టర్,వైరా ఎమ్మెల్యే**

**-రైతు భూములకు భూ దార్ కార్డు మంజూరు చేస్తామన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**-భూ భారతి చట్టం తొ రైతులకు సత్వర న్యాయం ఎమ్మెల్యే రాందాస్ నాయక్**








**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

భూభారతి కొత్త చట్టంతో రైతుల భూ సమస్యలకు సత్వర పరిష్కారం దొరుకుతుందని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్గొన్నారు.కార్యక్రమంలో ముందుగా భూభారతి కొత్త చట్టంపై ప్రభుత్వం రూపొందించిన వీడియో క్లిప్పింగును ఎల్ఈడి స్క్రీన్ ద్వారా సదస్సుకు హాజరైన ప్రజలకు చూపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి కొత్త చట్టాన్ని రూపొందించిందని,రైతు భూముల సమస్యలు భూభారతి కొత్త చట్టంతో హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందన్నారు.కొత్త చట్టంలో అనేక అంశాలను పొందుపరిచామని,ధరణి లో నెలకొన్న రికార్డుల తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, సాదా బోయిన మాల క్రమబద్ధీకరణ, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్,రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ ప్రక్రియ పలు అంశాలను పొందుపరిచామన్నారు.రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు.భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డుల్లో నమోదు చేయడం జరుగుతుందని,పట్టా పాసుపుస్తకాలలో భూమి పటం,భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచల అప్పి వ్యవస్థను కొత్త చట్టంలో రూపొందించడం జరిగిందన్నారు.హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు ,భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్స రంలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.రెవిన్యూ డివిజనల్ అధికారి జిల్లా కలెక్టర్ ఈ దరఖాస్తులలో పరిధి పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ ,భూధాన్, అసైన్డ్,ఎండోమెంట్,వక్ఫ్ భూములకు పట్టాలు పొందుతే రద్దు చేసే అధికారం భూ భారతి కొత్త చట్టానికి ఉందన్నారు.ప్రతి మనిషికి ఆధార్ కార్డుకు మల్లె రైతుల భూములకు భూదార్ కార్డులు మంజూరు చేస్తావన్నారు.భూ భారతి కొత్త చట్టం ద్వారా రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు .అనంతరం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రూపొందించిన ధరణి పోర్టల్ తో రైతులకు అనేక భూ సమస్యలు ఉత్పన్నమయ్యాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ తొ నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చామని,ఇచ్చిన హామీకి కట్టుబడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణి దరిద్రం నుంచి రాష్ట్ర రైతుల నుంచి విముక్తులను చేసేందుకు ఈనెల 14న ప్రతిష్టాత్మకంగా భూభారతి కొత్త చట్టాన్ని రూపొందించారని పేర్కొన్నారు.భూ భారతి కొత్త చట్టంలో గతంలో పరిష్కారం దొరకని రైతుల భూ సమస్యలకు పరిష్కారం సులభతరం అవుతుందన్నారు.ప్రతిష్టాత్మకంగా రూపొందించిన కొత్త చట్టం ద్వారా రైతుల భూ సమస్యలకు సత్వర పరిష్కారంతో న్యాయం జరుగుతుందన్నారు.అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలను ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ పార్టీ మరోసారి రైతుల పక్షపాతిగా నిలిచిందనడంలో సందేహం లేదన్నారు.ప్రజల ఆశీస్సులు సహకారంతోనే రాష్ట్రంలోకి అధికారం చేపట్టాగలిగామని, రాష్ట్ర ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీపై ఉండాలని కోరారు.భూ భారతి కొత్త చట్టం లోని వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకోవచ్చని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ డి మధు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య,ఏడిఏయు నరసింహారావు,జూలూరుపాడు తహశీల్దార్ స్వాతి బిందు,ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి,వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, ఎఫ్ఆర్వో ప్రసాదరావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయబాయి,మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరి మధుసూదన్ రావు,పొన్నెకంటి సతీష్ కుమార్,దొండపాటి శ్రీనివాసరావు (వాసు)సున్నా రంగారావు,రొకటి సురేష్,రామిశెట్టి రాంబాబు,వేల్పుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్ కి ఐ ఎస్ ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపు

**– పలువురు అభినందనలు**






**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్ లోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ కి ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపును పొందినట్లు హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ కేసోజ్ భారత్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరం తో పాటు ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, వరంగల్ నల్గొండ కృష్ణా జిల్లాలతో పాటు ఉమ్మడి రాష్ట్రంలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు అత్యాధునిక వైద్యం అందించామని పేర్కొన్నారు. అందరికీ అతి తక్కువ ఫీజులతో వైద్యం చేసినందుకు యాజమాన్యాన్ని అభినందిస్తూ భవిష్య త్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అభినందిస్తూ ఐఎస్ఓ డైరెక్టర్ అభినందనలు తెలిపారని డాక్టర్ భరత్ బాబు తెలిపారు.నాణ్యత నిజాయితీ నిబద్ధత కలిగిన వైద్యులు ఉండడంతో ప్రశాంతికి అరుదైన గౌరవం లభించిందని ఈ సందర్భంగా వైద్యులకు డాక్టర్ భరత్ బాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ బసవయ్య చౌదరి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ హేమంత్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ జీవన్ కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన బిజెపి

**-దాడికి నిరసనగా ప్రధాన రహదారిపై కొవ్వొత్తుల ర్యాలీ**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిని మండల బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు.ఉగ్రదాడిలో మరణించిన యాత్రికుల ఆత్మశాంతి చేకూరాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్యగా అభివర్ణించారు.జమ్మూ కాశ్మీర్ లోని పహల్గంలో వేర్పాటు వాదంతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలొ ఉండగా వారి వ్యూహాలు చెల్లవని తెలిపారు.భారత సైనికుల రూపంలో దొంగ చాటుగా అమాయక పర్యాటకులను చంపి వేసారని కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ తీవ్రవాదులకు తగిన గుణపాఠం త్వరలోనే చెబుతుందన్నారు.ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్,తెల్లం నరసింహారావు,భూక్య రమేష్,ధరావత్ బాల కిషన్,నిమ్మటూరి రామారావు,రవి, సిరిపురపు గోపాలరావు,నర్వినేని కృష్ణ,చిలుకూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్బంగా గ్రామసభ





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని సూరారం గ్రామంలొ గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలొ జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి పాల్గొని పారిశుధ్యం,పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు.గ్రామ సభ ముఖ్య ఉద్దేశం1993 ఏప్రిల్ 24 నుండి అమల్లోకి వచ్చిన రాజ్యాంగ 73వ సవరణ చట్టం 1992 పంచాయతీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదాను కల్పించిందని తెలిపారు.రాజకీయ అధికారాన్ని అట్టడుగు స్థాయికి వికేంద్రీకరించిన చరిత్రలో ఒక నిర్ణయాత్మక ఘట్టాన్ని సూచిస్తుందన్నారు.దీన్నే పంచాయతీ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు.జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం గురించి ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం నూతన పంచాయతీ భవన నిర్మాణాన్ని పరిశీలించి పలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ టి తులసిరామ్,పంచాయతీ సెక్రటరీ ఆదూరి హరిబాబు,ఎఫ్ఏ బి బానోత్ వీరభద్రం,ఏడబ్ల్యూటి సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల కోసమే 'భూభారతి చట్టం'

**-భూ సమస్యల పరిష్కారం కోసం త్వరలో గ్రామాల్లోకి అధికారులు**

**-హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం**

**- రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో గరిడి నరసింహారావు**





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతలు పడుతున్న ఇబ్బందులను గమనించి రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలుకోసమే నూతన భూభారతి చట్టం అమల్లోకి తెచ్చిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో గరిడి నరసింహారావులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్ఆర్ కళ్యాణ మండపంలో భూభారతి చట్టం అవగాహన సదస్సు తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగే శ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నూతన భూభారత చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ని ప్రవేశపెట్టి రైతుల భూములకు హక్కును కల్పిం చకపోగా అనేకమంది పేద రైతుల భూములు రికార్డుల్లో నమోదు కాలేదని అన్నారు. ప్రైవేట్ సంస్థ చేతిలో ఉన్న ధరణి పోర్టల్ ద్వారా చేసిన నిర్వాకం వల్ల సొంత భూములపై రైతులకి హక్కులు లేకుండా పోయాయని అన్నారు. నిజమైన రైతులకు రైతుబంధు, రైతు బీమా లాంటి సౌకర్యాలు కోల్పోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భూభారత చట్టాన్ని రైతుల సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. అనంతరం ఆర్డీవో గరిడి నరసింహారావు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం వల్ల రైతులకు అనేక విధాలుగా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు, హక్కుల రికార్డులు తప్పుల సవరణకు అవకాశం, పెండింగు, సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం, భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులో నమోదు, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, రైతులకు ఉచిత న్యాయ సహాయం, భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల అప్పీలు వ్యవస్థ, భూధార్ కార్డుల జారీ లాంటి ఎన్నో అవకాశాలను ప్రభుత్వం రైతులకు కనిపిస్తు ందని తెలిపారు. ఈ సదస్సులో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు నూతన భూభారతి చట్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, మధిర నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఆశాలత, డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మతోట జనప్రియ కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య, మండల వైద్యాధికారి వేముల స్రవంతి, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, ఐకెపి ఎపిఎం కట్ట సురేంద్రబాబు, గిర్దావర్ లు నవీన్ కుమార్, మైథిలి, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పలుశుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన చల్లా రవీందర్ కళావతి కుమారుడు కార్తీక్ – చిత్ర లేఖ ల ఆదర్శ వివాహం స్థానిక శివాలయంలో జరగగా వివాహ విందు కార్యక్రమంలో మరియు మరియు కామేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొడ్డిగర్ల సుందరం మరియమ్మ దంపతుల కూతురు చి.మానస వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాటు పండితాపురం గ్రామానికి చెందిన కొజ్జా నాగులు మంగమ్మ ల కుమారుడైన వీరబాబు మహేశ్వరిల వివాహం బుధవారం నాడు జరగగా గురువారం రోజు జరిగిన వివాహ రిసెప్షన్ లో మరియు కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన దారణ లక్ష్మీనారాయణ పద్మల కుమారుడు చి. సాద్విï, చి. రాజశ్రీ లకు జరిగిన వోణి, పంచ కట్టు వేడుకలలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డిపాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి కలకాలం చల్లగా ఉండాలని, పంచ కట్టు వేడుక జరుపుకున్న చిరంజీవు లకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి సత్యం, రాం రెడ్డి జగన్నాథ్ రెడ్డి నల్లమోతు లక్ష్మయ్య భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు చిలమర్తి ఉపేందర్, రామచంద్రు,బత్తుల వీరబాబు, మొగిలి శ్రీను , బండి నాగరాజు, జన్నారపు లింగయ్య మంజల రామకృష్ణ, బత్తుల రాంబాబు, బావ్ సింగ్, రమేష్ సొందు, గుగులోతు మంజ గుగులోతు కిషన్ గుగులోతు పంతులు, బానోతు తులిశ్య, గుగులోతు లచ్చిరాం, గుగులోతు రవి మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం

**- పి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు గుండు.లక్ష్మణ్**

**- ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం**

**- పి.ఆర్.టి.యురాష్ట్ర ప్రధానకార్యదర్శి పులగం.దామోదర్ రెడ్డి**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం నూతన భవన కార్యాలయ ఆవరణలో జిల్లా అధ్యక్షులు యలమద్ది. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన పిఆర్టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్ పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసుకోవటంలో ఉపాధ్యాయులందరూ తమ వంతు పాత్ర పోషించాలని ప్రభుత్వ విద్యా రంగబలోపేతంపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు పిఆర్టియు మద్దతిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించే దిశగా నాణ్యమైన విద్యను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టటం హర్షించదగిన పరిణామం అని పేర్కొన్నారు .ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలపై ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిని విద్యాశాఖ అధికారులను కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగిందని ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు విడుదలకు ప్రభుత్వం అంగీకరించిందని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు పెండింగ్ డిఏలు ,పిఆర్సి, తదితర సమస్యల సాధనలో పి.ఆర్ టి.యు.కృషి చేస్తుందని పేర్కొన్నారు. నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగళి శ్రీపాల్ రెడ్డి గారిని గెలిపించడంలో కృషిచేసిన ఖమ్మం జిల్లా శాఖకు ,మండలాల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులకు, జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నా మని పేర్కొన్నారు .ఈ కార్యవర్గ సమావే శంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరు రంగా రావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సభ్య లందరూ ఏకగ్రీ వంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు పి.ఆర్.పి. ఏ రాష్ట్ర సంఘ అధ్యక్షులు మో త్కూరు మధు, ప్రధాన కార్యదర్శి కందులు వెంకట నరస య్యఅసోసియేట్ అధ్యక్షులు విజయ్ అమృత్ కుమార్, ఆర్. బ్రహ్మారెడ్డి, జిల్లా బాధ్యులు కట్ట. శేఖర్,సోంల ,రత్నకుమార్,లింగం.సతీష్ ,చెన్నకేసవ రెడ్డి. దమ్మాలపాటి. రవికుమార్ రాష్ట్ర బాధ్యులు వెంకటేశ్వర రెడ్డి, గిలకత్తుల వెంకటరమణ, రాయల. నరసింహారావు,రత్నరాజు, మదార్, డి.వెంకటేశ్వరరావు, కే .వి.రమణ, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి హెల్త్ చెకప్ ఎలానో.. పంట భూమికి భూసార పరీక్ష అలా

**- మధిర మండలం మాటూరు రైతు వేదికలో భూసార పరీక్షల నిర్వహణ సమీక్షా సమావేశం**

**- ఏ.డి.ఏ విజయ్ చంద్ర**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

మధిర మండల పరిధిలో మాటూరు క్లస్టర్ లోని మాటూరు రైతు వేదికలో వ్యవసాయ శాఖ మరియు డిజిటల్ గ్రీన్ అనే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో గురువారం భూసార పరీక్షల నిర్వహణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏడిఏ విజయ చంద్ర మాట్లాడుతూ మన ఆరోగ్యానికి హెల్త్ చెకప్ ఎలానో మనం పంట భూమికి భూసార పరీక్ష కూడా అలాంటిదేనన్నారు. ప్రతి మూడు సీజన్లకు ఒకసారి భూసార పరీక్ష చేయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ భూసార పరీక్ష వల్ల భూమిలో ఉండే పోషకాల విలువ తెలుసుకోవచ్చు తద్వారా తగిన పంటలు వేసుకోవచ్చు అని వివరించారు. ఒకటే పంట మాటిమాటికి వేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు మరియు పంట మార్పిడి వల్ల కలిగే ఉపయోగాలు గురించి రైతులకు వివరించారు. అంతేకాకుండా ఆయిల్ పామ్ పంట వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ఆయిల్ పామ్ పంట అనేది దీర్ఘకాలిక పంట దీనిని వేసుకోవడం వల్ల 30 సంవత్సరాల వరకు దిగబడి ఇస్తుంది అని తెలిపారు. డిజిటల్ గ్రీన్ కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో భూసార పరీక్షలే కాకుండా ఫార్మ్ చాట్ అనే యాప్ ద్వారా రైతులకి సలహాలు మరియు సూచనలు ఇస్తున్నట్లు తెలిరు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులకి భూసార పరీక్షలు నిర్వహించి వెంటనే సాయిల్ హెల్త్ కార్డు జారీ చేశారు. ఈ సమావేశంలో ఏ ఓ సాయి దీక్షిత్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిషోర్, ఏఈఓ నికిత, రైతులు మరియు డిజిటల్ గ్రీన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## లైసెన్స్డ్ సర్వేయర్ల నూతన కమిటీ అధ్యక్షులు బొడ్డుపల్లి ఎన్నిక



**-ప్రభుత్వ సెక్టర్లలో ఉద్యోగావకాశాలు కల్పించాలి..వరప్రసాద్**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)–ఉమ్మడి ఖమ్మం జిల్లా లైసెన్స్ సర్వేయర్ల నూతన కమిటీ అధ్యక్షులుగా కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి హరికృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని గొరిల్లా పార్క్ భవనంలో శుక్రవారం ముఖ్యుల సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఏం వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ నేపథ్యంలోనే జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా అంబటి మాధవరావు,ప్రధానకార్యదర్శి దండు భాస్కర్ రావు తో పాటు కమిటీ సభ్యులు గా భద్రయ్య,శేఖర్,శ్రీనివాస రెడ్డి, హేమంత్,శ్రీనివాసరావు ఎన్నుకున్నారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్,జిల్లా అధ్యక్షులు హరికృష్ణ మాట్లాడుతూ...గత కొన్నేళ్లుగా సర్వేయర్ వృత్తిని నమ్ముకొని ఉన్నామని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవిన్యూ డివిజన్ ప్రకారం ప్రభుత్వ, కాంట్రాక్టు ఉద్యోగులుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో వీరబాబు,రవితేజ,కృష్ణారావు,గోపాలరావు,చారి,జగన్ మోహన్ ప్రసాద్,నాగరాజు,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వ్యవస్థ రక్షకుడు రైతే

**-రైతును మించిన శ్రామికుడు లేదు**
**-ఫీల్డ్ కి వెళ్ళండి.. సమస్యలు తెలుసుకోండి**
**- రైతుకు అండగా యువత రావాలి, - రైతు సదస్సులో జిల్లా కలెక్టర్**




**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
పెరిగిన టెక్నాలజీ తో రంగురంగుల కాంతులతో పెద్ద పెద్ద నిర్మాణాలు చేసుకొని ముందుకు దూసుకుపోతున్న ఈ వ్యవస్థకు రైతే నిజమైన రక్షకుడు అని జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ అన్నారు.వివరాల్లోకెళ్తే మండల పరిధిలో కుర్నవల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా,గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో చదువుతున్న నాలుగో సంవత్సరం వ్యవసాయ విద్యార్థులు ఆధ్వర్యంలో గ్రామంలోని రైతు వేదికలో రైతు సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ఏర్పరచుకునే పెద్దపెద్ద నిర్మాణాలకు పునాది ఎంత ముఖ్యమో దినదిన అభివృద్ధి చెందుతున్న ఈ వ్యవస్థకు రైతు కూడా అంతే ముఖ్యమని అన్నారు.రైతే శ్రమించని నాడు ఈ వ్యవస్థే కూలిపోతుందని,రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు.అందుకోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు రైతులతో మమేకమై క్రొత్త సాగు పద్ధతులు పాటించేలా, దిగుబడి పెరిగేలా మరియు నికర ఆదాయం వచ్చే విధంగా వాళ్లకి ఎల్లప్పుడూ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.గడులలో నేర్చుకున్నది,సృష్టించింది అన్ని సమయాలలో పంట పొలాల్లో సాధ్యపడకపోవచ్చునని ఆయన సూచన చేశారు.ప్రతి ఒక్కరు అహాని వీడి,నాకు తెలుసు అనే భావాన్ని వదిలి నిత్య విద్యార్థిలా ఆలోచించాలన్నారు.దేశం టెక్నాలజీలో ఎంత అభివృద్ధి చెందిన రైతుకు మాత్రం పూర్తిస్థాయిలో లాభదాయకమైన వ్యవసాయాన్ని అందుబాటులోకి తేలేకపోయామని అన్నారు.ఈ సమయంలో దేశంలో రైతును కాపాడుకోవాలంటే యువత ముందుకు వచ్చి,క్షేత్రస్థాయిలో రైతు కోసం ఏమి చేయగలం?ఎలా సహకరించగలం అనే విధంగా ఆలోచన చేయాలని విద్యార్థులకు తెలియజేశారు.అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వాళ్ళ కష్టసుఖాలు తెలుసుకొని,మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ డి పుల్లయ్య మాట్లాడుతూ అశ్వరావుపేటలోని వ్యవసాయ కళాశాల విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని,ఇప్పుడు చదువుతున్న విద్యార్థులు కూడా రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రైతులకు తోడ్పాటుగా ఉండాలని సూచించారు.సత్తుపల్లి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు రాబోయే రోజుల్లో వ్యవసాయ అధికారులుగా,శాస్త్రవేత్తలు వివిధ రంగాల్లో స్థిరపడాలని సూచించారు.వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్,డా.జె.హేమంత్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల అశ్వరావుపేటలో విద్యార్థులు నేర్చుకోవడానికి అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నామని,విద్యార్థులు నేరుగా చూసి నేర్చుకోవడానికి అన్ని రకాల పద్ధతులను కళాశాలలో ఏర్పాటు చేశామని విద్యార్థులు అన్ని వసతులు ఉపయోగించుకొని మరింత బాగా చదివి రైతులకు సేవలు అందించాలని కోరారు.కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కే.రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాలుగో సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులను వివిధ గ్రామాల్లో ఉంచుతూ,ప్రతి విద్యార్థికి ఒక రైతుతో అనుసంధానం చేసి సుమారు నాలుగు నుంచి ఆరు నెలల పాటు విద్యార్థులు గ్రామాల్లోనే ఉంటూ రైతుల నుంచి విద్యార్థులు సాగు అనుభవాలు,గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయంలో రైతులు పాటిస్తున్న పద్ధతులు గురించి తెలుసుకుంటూ అదే విధంగా విద్యార్థులు మూడు సంవత్సరాలు చదువుకున్న విద్యను రైతులకు అందజేస్తూ చివరి అంశంలో భాగంగా వ్యవసాయ ప్రదర్శన మరో రైతు సదస్సును నిర్వహించడం జరుగుతుందని వివరించారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు,రైతు సోదరులు తమ అనుభవాలను పంచుకున్నారు.శాస్త్రవేత్తలు రైతులకు వివిధ పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం వ్యవసాయ అధికారి తాజుద్దీన్,విస్తరణ అధికారి త్రివేణి,వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట బోధన సిబ్బంది డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ ఝాన్సీ,డాక్టర్ శ్రవణ్ ,కృషి విజ్ఞాన కేంద్రం వైరా, శాస్త్రవేత్త ఫణిశ్రీ ,వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన రైతు సోదరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
గెజిటెడ్ ఉద్యోగులు ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల సాధనకై టి.జీ. ఈ.జే.ఏ.సి ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం లో ఒ.డి.ఓ.సి నుండి జరిగే మోటార్ బైక్ ర్యాలీ టి.ఎన్.జీ. ఓ ఫంక్షన్ హాల్ వద్ద జరిగే ఉద్యోగ సదస్సును జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ మంగళ వారం సన్నాహాక సమావేశం టీ.జీ.వో భవనం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగుల జేఏసీ పోస్టర్ ను తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ కస్తాల సత్యనారాయణ,టి.జీ. ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మహిళా గెజిటెడ్ అధ్యక్షురాలు శ్రీమతి ఉషాశ్రీ కార్యదర్శి, పి. సుధారాణి, విజయ్ కుమారి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సూరంపల్లి రాంబాబు జెల్లి, పుష్పరాజ్, డాక్టర్ హరీష్ శంకర్ నాయక్, ఎం.డి.జహీరుద్దీన్ ఎండ్. తాజుద్దీన్ అల్లు విజయ్ మోదుగు వెంకట్, యాకయ్య టీఎన్జీవో జిల్లా నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, జైపాల్, శ్రీధర్ సింగ్, రుక్మారావు, కోణార్, వీరన్న, పాపాలాల్ టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని నేడు జరగబోవు బైక్ ర్యాలీని ఉద్యోగుల సదస్సుని ప్రతి గెజిటెడ్ అధికారులు

ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగుల హక్కుల సాధనకై జరుగుతున్న బైక్ ర్యాలీ ఉద్యోగుల సదస్సు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ పిలుపునిచ్చారు.

## భూసార పరీక్ష కొరకు మట్టి నమూనా సేకరణ- జాగ్రత్తలు





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి తోడుసు వేణు యాదవ్ భూసార పరీక్ష కొరకు మట్టి నమూనా సేకరణ రైతులకు జాగ్రత్తలు వివరించారు. డిజిటల్ గ్రీన్ కోఆర్డినేటర్ యశోద పాల్గొన్నారు. సాగుకు ముందు కర్షకులు భూసార పరీక్షలు చేసుకుంటే అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంది. ఈ పరీక్షల ద్వారా భూమి స్వభావం, మృత్తిక ఏ రకానికి చెందినదో, దానిలో ఉన్న పోషక పదార్థాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తుంది. వాటిని బట్టి రైతులు పంటలు సాగు చేస్తే వృథా ఖర్చుల నుంచి విముక్తి పొందవచ్చు. భూసార ఫలితాల్లో ఏ భూమి తేలిక నేల, బరువు నేల తదితర విషయాలు తెలుస్తాయి. వ్యవసాయ భూముల్లో సహజంగా ఉండే పోషక పదార్థాల తోపాటు అదనంగా సేంద్రియ ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటే అధిక దిగుబడి సాధించ వచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

# వడదెబ్బతో మహిళ మృతి

## - ఘన నివాళ్ళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగకు ప్రజలు విలవిలలాడిపోతున్నారు. మండుటెండలకు ఉక్కపోత కూడా తీవ్రమైంది. దీంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన నిమ్మగడ్డ తులశమ్మ(64) గురువారం వడదెబ్బతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తులశమ్మ గత నాలుగు రోజుల క్రితం పను లు చేస్తుండగా వడదెబ్బ తగలటంతో తీవ్ర అనారోగ్యానికి గురికాగా కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తులశమ్మ మృతి చెందింది.ఘన నివాళ్ళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టాప్రజాపక్షం విలేకరి మాతృమూర్తి తులశమ్మ వడదెబ్బతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ రాజీవ్ నగర్‌లోని వారి నివాసానికి చేరుకుని మృతదేహాంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘన నివాళ్ళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. దయానంద్ వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, కమల్ పాషా, షరీఫ్, ఐ శ్రీను, రామారావు , పార్థసారధి తదితరులున్నారు.నేత్రాలు దానంతులశమ్మ నేత్రాలను లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో సేకరించి నేత్రనిధికి తరలించారు. తులశమ్మ





నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ తదితరులు అభినందించారు.

# రైతుల భూములను భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం...

**-జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ**

**-భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం**

**-చింతకాని మండలం నాగులవంచ వివిసి కళ్యాణ మండపంలో తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 అవగాహన సదస్సును నిర్వహించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్**

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు. గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ చింతకాని మండలం నాగులవంచ లోని వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తాయన్నారు.భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలన్నారు. చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చన్నారు. ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా



ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. భూ భారతి- కొత్త ఆర్ఓఆర్ చట్టం లో కీలక అంశాలు, చట్టంలోని వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు, రైతు సంఘ్, రాజకీయ నాయకులు అడిగిన సందేహాలు, సమస్యలకు జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ ఓపికగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఎంపిడివో శ్రీనివాసరావు, తహసీల్దార్ కూరపాటి అనంత రాజు, వ్యవసాయ శాఖ అధికారిణి మానస, ఏపిఓ శ్రీనివాసరావు, ఏ ఈ ఓ లు కల్యాణి, రాము, తహీయ, ఆర్ ఐ లు రఘు, జయకృష్ణ సర్వేయర్ నవీన్ కార్యదర్శి చిరంజీవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా విజయం సాధించిన వేజండ్ల సాయి కుమార్

**- అభినందించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**



: జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా విజయం సాధించిన వేజెండ్ల సాయి కుమార్ ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గుడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాయల నాగేశ్వరరావు లు యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించబడిన వెజండ్ల సాయి కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలని, యువతను రాజకీయాలలోకి తీసుకురావాలని మా మద్దతు యూత్ కాంగ్రెస్ కు ఎల్లవేళలా ఉంటుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీకుమార్, యిజ్జగాని సత్యం, క్రాంతి, బెజ్జం గంగాధర్,రామకృష్ణ, జిల్లా మైనారిటీ కార్యదర్శి షఫీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విచారణకు ఆదేశిస్తా ... మిల్లును నిర్మిస్తా!

**-కుప్పకూలిన మిల్లు నిర్మాణం పై జిల్లా కలెక్టర్**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘ ఆధ్వర్యంలో నాబార్డు నిధులతో నిర్మిస్తున్న రైస్ మిల్ ఇటీవల వచ్చిన గాలి దుమారానికి కుప్పకూలిపోవడంతో నాసిరిక నిర్మాణమే కారణం అంటూ రైతులు కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో కుప్పకూలిన మిల్లును కలెక్టర్ ముజమిళ్ ఖాన్ పరిశీలించాడు.అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ మిల్లు నిర్మాణానికి నిధుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. రెండు కోట్ల వ్యయంతో మొదలుపెట్టిన మిల్లు నిర్మాణానికి నాబార్డ్,ప్రాథమిక సహకార సంఘంలోని సుమారు 93 లక్షలతో నిర్మాణం చేపట్టగా నాసిక నిర్మాణంతో ఇటీవల వచ్చిన గాలి దుమారానికి కుప్పకూలిందని తెలియజేశారు. ఈ ఘటనపై కలెక్టర్ స్పందిస్తూ మిల్లు నిర్మాణంపై విచారణ జరిపించి, రైతుల సొమ్మును రికవరీ చేయడమే కాకుండా తిరిగి మిల్లును నిర్మిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ అన్నెం కోటారెడ్డి,సొసైటీ డైరెక్టర్ పోతురాజు కోటయ్య,గంటల వెంకటాచారి, పోతురాజు వెంకటయ్య,దూళ్ల జనార్ధన్, ఎక్కిరాల పుల్లయ్య రైతులు అధికారులు ఉన్నారు.





## తేమ,తాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోండి:- ముజమిళ్ ఖాన్

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేమ,తాలు లేకుండా జాగ్రత్తలు తీసుకొని ధాన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ రైతులకు సూచించారు.గురువారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.ధాన్యం సేకరణ నిబంధనల ప్రకారం జరగాలని,తేమ,తాలు,చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను సూచించారు.సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని,అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అకస్మాత్తుగా వచ్చే వర్షాల నుండి ధాన్యానికి రక్షణ కల్పించే విధంగా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైతులు అధికారులు ఉన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

**- మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

వరంగల్, ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఘనంగా జరిపేలా అందరూ కృషి చేయాలని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సభలో బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాల్గొని తెలంగాణ ప్రజలకు భవిష్యత్ దిశానిర్దేశం చేసే అవకాశం ఉందని నామ తెలిపారు. కొత్త ఆలోచనలు, ప్రజా సమస్యలపై సమగ్ర పరిష్కార మార్గాలను ఈ సభలో కేసీఆర్ వెల్లడించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఐటీ, పారిశ్రామిక అభివృద్ధి నాడు రాష్ట్రానికి తీసుకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు నూతన తెలంగాణకు నాంది పలికినట్టు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. బస్సులు, ఇతర వాహనాల ద్వారా ప్రజలను తరలించేలా ఏర్పాట్లు ఆయా నియోజకవర్గ ఇంచార్జిల ఆధ్వర్యంలో చురుకుగా కొనసాగుతున్నాయి అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోన్న బీఆర్ఎస్



పార్టీ రజతోత్సవం సందర్భంగా గత రెండు దశాబ్దాల విజయాలను ప్రజల ముందుంచే ప్రసక్తి ఉందని ఆయన పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు అంతా ఈ సభకు హాజరవ్వాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని ఒక ఉద్యమంగా భావించి, నిండు హృదయంతో ప్రతి కార్యకర్త ఈ సభ విజయానికి తన వంతు భాగస్వామ్యం అందించాలన్నారు. ఇది ఒక సాధారణ సభ కాదు, తెలంగాణ ప్రజల భవిష్యత్ కు దారి చూపించే వేదికగా నిలుస్తుందన్నారు.

# రాజన్నకు దక్కిన అరుదైన గౌరవం

**-తిప్పారెడ్డి వారి వివాహ వేడుకలో రాజన్నకు అవకాశం**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 24 :**



మండల పరిధి చంద్రుపట్ల గ్రామానికి చెందిన వాసి తిప్పారెడ్డి అలియాస్ త్రిత్వం కుమార్తె చిరంజీవి పల్లవి వివాహ వేడుకల్లో ఆల్ ఇండియా కౌన్సిల్ అఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా జాతీయ అధ్యక్షుడు రత్న తారక రాజన్న కు అరుదైన గౌరవం దక్కింది అంతేకాకుండా రాజన్నకు వారు ఘనస్వాగతం పలికారు అందులో భాగంగా రాజన్న కుటుంబ సమేతంగా వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై అట్టి నూతన వదువువరులను ఆశీర్వాదించారు. అనంతరం రాజన్న మాట్లాడుతూ నాకు ఈ వివాహ వేడుకల్లో అవకాశం కల్పించిన తిప్పారెడ్డి కుటుంబ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ వివాహ వేడుకకు విచ్చేసిన ప్రము ఖులు ఇండియన్ క్రిస్టియన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రేవ ఆనంద్ వరంగల్ తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ చైర్మన్ బిషప్.రెవ.డా సుదర్శనం కల్లూరు ముదిరాజ్ జిల్లా కోశాధికారి దుబ్బనబోయిన కొండలు మిట్టపల్లి కేఈ న్యూస్ ఛానల్ సీఈవో కెలూత్ కృష్ణ ఓబుల్ రావు బంజరు బేతెస్థ పెంతెకొస్తు సభ్యుడు పాస్టర్ జినుగు జాన్ సత్తుపల్లి కారుణ్య మినిస్ట్రీస్ సభ్యుడు పాస్టర్ బర్నబాస్ పెద్ద కోరుకొండి పలు సంఘాల సభ్యులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వే చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం

**- సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా**

**- ఏదులాపురం మున్సిపాలిటీలో జాతీయ ఉపాధి హామీని కొనసాగించాలి: దండి సురేష్**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**




ఏదులాపురం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో సర్వే చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి వెళ్తామని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. గురువారం గిరి ప్రసాద్ భవన్ లో ఏదులాపురం మున్సిపాలిటీ సిపిఐ కౌన్సిల్ సమావేశాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మౌలానా మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో పేదలు గూడు లేక అవస్థలు పడుతున్నారన్నారు. అంతేకాకుండా ఒకటి రెండు, గదులలో రెండు మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నాయి అన్నారు. అలాగే కిరాయి ఇళ్లల్లో ఉంటూ ఆర్థిక భారంతో సతమతం అవుతున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాల్సిందిగా కోరారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు దండి సురేష్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ నేపథ్యంలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కోల్పోవడంతో పేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇందులో భాగంగా పలువురు సిపిఐ కార్యకర్తలు మాట్లాడుతూ... సిపిఐ కాంగ్రెస్ పొత్తు ధర్మాన్ని కొందరు కాంగ్రెస్ నాయకులు పాటించడం లేదని సభ దృష్టి కి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య , చెరుకుపల్లి భాస్కర్, పగిళ్ల వీరభద్రం, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజ నేయులు, బి కె ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకా యల సుధాకర్, గిరిజన సంఘం నాయకులు పాల్తియా శ్రీను, ఏఐ వైఎఫ్ పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, నేతలు, కార్యకర్తలు, యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ లో పహల్గాం జిల్లాలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి

## - తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు.



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులు మరియు హిందువులపై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు తీవ్రంగా ఖండించారు. దాడిలో 28 మంది అమాయకుల ప్రాణాలు తీయడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని విచారణ వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు భారత ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఇలాంటి సమయంలో భారతీయులంతా ఐక్యంగా ఉండాలని అన్నారు. ఈ దాడులు చూస్తే మాటలు కూడా రావడం లేదని విచారణ వ్యక్తం చేశారు. ఇది టూరిస్ట్ ల పై జరిగిన దాడి కాదని యావత్ దేశంపై జారిన దాడిగా అభివర్ణించారు. ఎవరు ఊహించని విధంగా భారత్ ప్రతీకారం ఉంటుందని ఉగ్రవాదం కోసం ఉపయోగిస్తున్న భూభాగాన్ని మోడీ ప్రభుత్వం నాశనం చేస్తుందని, దాడి చేసిన ఉగ్రవాదులను వెతికి వెంటాడుతుందన్నారు. ఉగ్రవాదానికి మతం లేదని కుహనా సెక్యులర్ మేధావులు పదేపదే మాట్లాడు తుండడం దేనికి నిదర్శనమని వారిని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ దుష్చర్యకు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని భారత పౌరులు ఎవరు అధైర్య పడకుండా ఉగ్రవాదంపై ముక్తకంఠంతో ఏకం కావాలన్నారు. నరేంద్ర మోడీ సర్కార్ ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపుతుందని విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ హుటా హుటిన భారత్ చేరుకొని ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించడం మోడీ గారికి ఈ దేశం పైన, ఈ దేశ ప్రజలపైన ఉన్నటువంటి ప్రేమను అర్థం చేసుకోవాలన్నారు. భారత ప్రధాని ప్రియతమ సరేంద్ర మోడీ గారు పాక్ కట్టడికి 5 కఠినమైన నిర్ణయాలు గత కాంగ్రెస్ ప్రభుత్వం లో జరిగిన సింధు జలాల ఒప్పందం నిలుపుదల, అలాగే వాగా అట్టారీ చెక్ పోస్ట్ మూసివేత, పాక్ పౌరులకు వీసాలు రద్దు, దేశంలోని పాకిస్తానీలు ఈదేశం వదిలి వెళ్ళిపోవడానికి 48 గంటల సమయం, పాకిస్తాన్ దౌత్యవేత్తల బహిష్కరణ, హై కమిషన్లో దౌత్య సిబ్బంది కుదింపు, వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకొని ఉగ్రవాదులకు ఆవాసం కలిపిస్తున్నటువంటి పాకిస్తాన్ కు గట్టి బుద్ధి చెప్పారని, రాబోయే కాలంలో ఎవరైనా ఈ దేశం పై దాడి చేయాలన్న ఆలోచన రాకుండా చేసే ఖటిన నిర్ణయాలు మోడీ గారు తీసుకుంటున్నారని ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ తరలించిన అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



రఘునాథపాలెం మండలం వివి పాలెం లో 30 సంవత్సరాల గుర్తుతెలియని మతిస్థిమితం లేని యువకుడు ఎర్రటీ ఎండలో చెప్పులు లేకుండా నడిచి అరికాళ్ళకు బొబ్బలు వచ్చి నడవలేని స్థితిలో వివి పాలెం గ్రామపంచాయతీ పక్కన ఉన్నటువంటి రాజశేఖర్ రెడ్డి విగ్రహం ముందు పడిపోయి ఎండ దెబ్బకు మృతిచెంది చీమలు పట్టి ఉన్నాయి. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు .వి.వి పాలెం గ్రామ ప్రజలు రఘునాథపాలెం పోలీసు వారికి సమాచారం ఇవ్వగా ఏఎస్ఐ ఆర్ శ్రీను, గ్రామ ప్రజల సమక్షంలో మృతదేహాన్ని ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ పోలీసుల సమాచారం మేరకు పోలీసులు ప్రజల సమక్షంలో మృతదేహాన్ని ఘటనా స్థలం నుండి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించడం జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిని మాజీ ఎంపీ శ్రీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. అమాయక పర్యాటకులపై జరిగిన ఈ దారుణ ఘటన యావత్ దేశ ప్రజల్ని కలచివేసింది, విషాదంలో ముంచిందన్నారు. ఈ దాడి దేశ భద్రతపై జరిగిన దారుణమైన దాడిగా అభివర్ణించారు. పర్యాటకులపై ఇలాంటి పాశవిక చర్యలు మానవత్వానికి మచ్చలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారికి త్వరితంగా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దేశ భద్రతను దెబ్బతీయాలన్న ఉగ్రవాదుల కుట్రలు ఎన్నిసార్లు చేసినా, భారత ప్రజల ఐక్యతను, మన సైనిక బలాన్ని తలదన్నలేవని నామ స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై భారత్ ప్రభుత్వం కఠిన వైఖరితో అవలంబించాలని కోరుతూ... ఈ దాడికి బాధ్యులైన ఉగ్ర మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత భద్రతా బలగాలు ఎప్పటికప్పుడు దేశాన్ని కాపాడడంలో చేస్తున్న త్యాగాలను కొనియాడారు. ఇలాంటి ఘటనలు దేశ సమగ్రతకు, శాంతికి విఘాతం కలిగించాలనే ఉద్దేశంతో జరుగుతున్నాయని పేర్కొంటూ, వాటిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.

# అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తి

## - చికిత్స పొందుతూ మృతి.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామంలో రోడ్డు పక్కన ఒక వ్యక్తి అపస్మార్క స్థితిలో పడి ఉండటానికి స్థానికులు గమనించారు. స్థానికులు 108 సమాచారం అందించడంతో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. మృతుడు కొత్త కారాయి గూడెం గ్రామానికి చెందిన నెల్లూరి బోధనా చారి అలియాస్ చంటి (37) గా గుర్తించారు. మృతుడికి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు. వడ్రంగి పని చేస్తూ జీవనం సాగిస్తుంటారని స్థానికులు తెలియజేశారు. వడదెబ్బ తగిలి మృతి చెంది ఉంటాడని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# విగ్రహాల ప్రతిష్టకు లక్ష విరాళం అందజేసిన తాళ్ళూరి పంచాక్షరయ్య



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్ ) - బూర్గంపాడు మండలం ఇరవెండిలో నాభిశిల బొడ్రాయి ప్రతిష్ఠ, ముత్యాలమ్మతల్లి, అభయాంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం అంగ ం ం గ్ వై బ ్ వ ం గా కొనసాగుతోంది. తాళ్ళూరి చారి టబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్ళూరి పంచాక్షర య్య గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమాల నిమిత్తం రూ.లక్ష విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. తమ కుమారులు ప్రవాస భారతీయులు తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, డాక్టర్ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ సహకారంతో ఈ విరాళం అందిం చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ స భ్యులు పంచాక్షరయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో తాళ్ళూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ విజయరేణుక దంపతులు, బూర్గంపాడు పీఏ సీఎస్ అధ్యక్షుడు బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ సర్పంచి కొర్సా లక్ష్మి, గ్రామ పెద్దలు, స్థాని కులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాలను భారత ప్రభుత్వం ఆదుకోవాలి -కొత్తగూడెం టౌన్ ఫెలోషిప్




చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో పహల్గామ్ పర్యటనలో వున్న ప్రజలపై ఉగ్రవాదులు పోలీస్ డ్రెస్ లలో వచ్చి నిమిషాల వ్యవదిలోనే 27 మందిని అతి దారుణంగా తుపాకులతో కాల్చి చంపేసి పారిపోయారు.ఇందులో ఎక్కువ శాతం హిందువులు , క్రైస్తవులు ఉన్నారు. మరణించిన కుటుంబాలను భారత ప్రభుత్వం ఆదుకోవాలని (వారికీ ఎక్స్రగ్రెషియా ప్రకటించాలని) ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం టౌన్ ఫెలోషిప్ ప్రభుత్వాన్ని కోరారు .భారత దేశం ఉగ్రవాదరహిత దేశంగా హిందూ , ముస్లిం , క్రిస్టియన్ అందరు సుఖ సంతోషాలతో , దేశంలో శాంతి సమాధానం వర్ధిల్లాలి అని మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మృతుల కుటుంబాలను దేవుడు ఆదరించాలని ప్రార్థించారు . ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పాస్టర్. సమూయేల్ ,వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. విజయ్ కుమార్ ,సెక్రటరీ పాస్టర్ నాని మోజెస్,ట్రెజరర్ పాస్టర్ జెర్మీయా ,సీనియర్ సేవకులు పాస్టర్. వి సమూయేల్ ,పాస్టర్. నెహెమ్యా ,పాస్టర్. వేణు గోపాల్, పాస్టర్. తిమోతి , సహోదరి, సహోదరులు కలిసి ప్రార్థించి సంఘీభావం తెలపడం జరిగింది.

# కాశ్మీర్ మరణ కాండను ఖండిస్తున్నాం- ముస్లిం జె ఏ సి

**దేశ ఐక్యత శాంతి పరిరక్షణ ముఖ్యం**

**నేడు అన్ని మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించాలని పిలుపు**




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )- ఉర్దూఘర్ జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో మృతి చెందిన సంఘటన దేశం మొత్తం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైందని, మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ ని న ం బ ్ తి తెలిపారు.దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొన్ని నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. దేశ ఐక్యత శాంతి పరిరక్షణ ముఖ్యమని ఉగ్ర మూకలను కఠినంగా శిక్షించాలని దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని శుక్రవారం నాడు అన్ని మసీదులలో పహల్గం ఉగ్రదాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రత్యేక ప్రార్ధనలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నయీమ్ ఖురేషి, అబ్దుల్ రబ్, అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఆబిద్ హుస్సేన్, షరీఫ్ భాయ్, సయ్యద్ అన్వర్ అలీ, బాబు జానీ ఖాన్, రామవరం మస్జిద్ అధ్యక్షులు, అంకుష్, ఉస్మాన్, షమీయుద్దీన్, ఎండి జమాల్,ఖాజా ఉస్మాన్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లుపై నిరసన ర్యాలీ వాయిదా



కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ ) - ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం కొత్తగూడెంలో ఈనెల 25న శుక్రవారం జరిగే వక్ఫ్ బిల్లుపై నిరసన ర్యాలీ కొద్ది రోజులు వాయిదాలివేస్తున్నట్లు జాక్ ప్రకటించారు. కొత్తగూడెం ఉర్దూఘర్ లో గురువారం ముస్లిం జాక్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఉమర్ యాజ్దని అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. పహల్గమ్ ఉగ్రదాడిపై ఆల్ ఇండియా ముస్లిం లా బోర్డు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఇలాంటి విషాద సమయంలో వక్ఫ్ బిల్లుపై దేశవ్యాప్తంగా చేస్తున్న నిరసనలను కొద్దిరోజులు ఆపాలని ముస్లిం సమాజానికి తెలియజేశారు. పరిస్థితిని బట్టి ఆలిండియా ముస్లిం లా బోర్డు తేదీని ప్రకటిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాక్ కోర్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఉమర్ యజ్దని, రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, జాక్ కో కన్వీనర్లు సయ్యద్ అన్వర్ అలీ, ఏడబ్ల్యూఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, మహమ్మద్ అయుబ్, మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్,అబ్దుల్ రబ్, ఆబిద్ హుస్సేన్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు కరీం పాషా, మహమ్మద్ జావేద్, తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గాం ఉగ్రదాడికి కేంద్రం బాధ్యత వహించాలి

**దోషులను కఠినంగా శిక్షించాలి**

**మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ.యాకూబ్ పాషా**



కొత్తగూడెం:,సూర్య (మేజర్ న్యూస్)- జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం సమీపంలో యాత్రికులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో చనిపోయిన కుటుంబాలకు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఈ దాడులకు పాల్పడిన దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటెలిజెన్స్ విభాగాల నిర్లక్ష్యం కారణంగానే గతంలో పుల్వామా నేడు పహల్గాం దాడులు జరిగాయన్నారు.ఈ దాడులకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలన్నారు. ఈ ఘటనలో మరణించిన 26 మందిలో హిందూ-ముస్లింలతో పాటు అన్ని కులాల వారు ఉన్నారని, బీజేపీ అధికార సోషల్ మీడియా మాత్రం ముస్లింలను టార్గెట్ చేస్తూ హింసని ప్రేరేపించేలా పోస్టులను పెడుతూ, ముస్లింల మీద ద్వేషాన్ని రెచ్చగొట్టేలా హిందువులనే లక్ష్యం చేసుకొని ఈ దాడులు జరిగాయని అనడం బాధకరమని అన్నారు. ఈ దాడులు ఉగ్రవాదులు హిందూ -ముస్లిం అనే బేధ భావం లేకుండా కాల్పులు జరిపారని చెప్పారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడి సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా అనే ముస్లిం ప్రాణాలను కోల్పోయాడనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ దాడులను యావత్ భారత సమాజం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

# న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ స్వాగతం





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )- గురువారం నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్ . సరిత , సెక్రటరీ ఎం . రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టిన కె. కిరణ్ కుమార్ కు కొత్తగూడెం బార్ అసోసియేషన్ తరఫున హృదయపూర్వక స్వాగతం తెలియజేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయ పి. వసంత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు, జూనియర్ జడ్జి కె . సాయి శ్రీ, పాల్గొన్నారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ, “బెంచ్ మరియు బార్ న్యాయవ్యవస్థ యొక్క పరస్పరావలంబిత భాగాలు. న్యాయమూర్తులు న్యాయాన్ని అమలు చేస్తారు, న్యాయవాదులు న్యాయాన్ని ప్రజలవద్దకు చేర్చే వారని” చెప్పారు. ఈ రెండు వ్యవస్థల మధ్య పరస్పర గౌరవం, సహకారం కొనసాగితేనే ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన న్యాయం లభించగలదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు జె . గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, క్రీడల కార్యదర్శి ఉప్పు అరుణ్, కోశాధికారి కె, చిన్నికృష్ణ , మహిళా కార్యదర్శి అడపాల పార్వతి, గ్రంథాలయ కార్యదర్శి మాలోత్ ప్రసాద్, పలువురు సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేడు వెంపటి సూర్యనారాయణ అంతిమయాత్ర


**సీపీఐ సీనియర్ నాయకులు వెంపటి సూర్యనారాయణ మృతి**

**నివాళులర్పించిన జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - సీపీఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీపీఐ కార్యవర్గసభ్యులు ఖమ్మంకు చెందిన వెంపటి సూర్యనారాయణ(85) అనారోగ్యంతో బుధవారం పాల్వంచలోని ఆయన కూతురు నివాసంలో మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. మృతి వార్త తెలుసుకున్న మృతదేహాన్ని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు,యర్రా బాబు,తాటి వెంకటేశ్వర్లు, నాయకులు ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు శనగారపు శ్రీనివాసరావు, వై ఎస్ గిరి, బీవీ సత్యనారాయణ, ఆదినారాయణ, అజయ్, హైటెక్ హరి తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఎర్ర జెండాకప్పి శ్రద్ధాంజలి ఘటించారు, కుటుంబసభ్యులకి సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక భూపోరాటాలకు, ప్రజా పోరాటాలకు సూర్యనారాయణ నాయకత్వహించారని, వివిధ మండలాలకు ఇన్చార్జిగా వ్యహరించి పార్టీ విస్తరణకు కృషి చేశారని తెలిపారు.

# పెహల్గామ్ ఉగ్రదాడి అమానుషం




**అమాయక ప్రజలపై జరిగిన పాశవిక దాడిని ముక్తకంఠంతో ఖండించాలి**

**జమ్మూ-కాశ్మీర్ ప్రజలకు భారత పౌరసమాజం అండగా ఉంటుంది**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )–** జమ్మూ-కాశ్మీర్ పెహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి, మారణహోమం అమానవీయమని, ఈ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ కందిస్తుందని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణ పరిధిలోని రామవరం ఆటో అడ్డాలో జరిగిన కార్మికుల సమావేశం సందర్బంగా ఉగ్రదాడిలో మృతి చెందినవారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని యావత్ భారత పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతోందని, ఇది ముమ్మాటికీ పిరికిపంద ఛర్యేనని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో కొందరు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటుంటే ఉగ్రవాదులు దాన్ని ఆసరాగా చేసుకొని మత చిచ్చు పెడుతున్నారన్నారు. కొద్ది రోజులక్రితం పాక్ ఆర్మీచిఎఫ్ అదేవిధంగా ఉగ్ర లష్కరే తోయిబా చీఫ్ కమాండర్ పరోక్షంగా హెచ్చరించినా కేంద్రం నిర్లక్ష్యం చేయడంవల్ల ఉగ్రదాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఉగ్రదాడి ఇంటిలిజెన్స్ వైఫల్యమా, భద్రతా సిబ్బంది నిర్లక్ష్యమా కేంద్రమే తేల్చుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చెర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లు, మేడే ఉత్సవాలపై చర్చించారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కంచర్ల జమలయ్య, మర్రి కృష్ణ, జలీల్, శ్రీనివాస్, హాబీబి, రాఫ్ఫ్య, ఆనందరావు, జంజర్ల శివ, బాషా, నాగుల్ మీరా, గుబ్బల శ్రీను, యూసుఫ్, జానీ, రవీందర్, సలీం, జిలాని, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం మున్సిపల్ కార్యాలయం ముట్టడి




**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )–** ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ముట్టడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై అసంతృప్తితో కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపిస్తే ఈ ప్రభుత్వం కూడా మాటలు తప్ప చేతల్లో కనిపించడం లేదని ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుపేదలు నిరాశకు లోనవుతున్నారని ప్రభుత్వం ఏర్పాటై 18 నెలలు అవుతున్న పేదలకు ఇంటి స్థలం కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ రాలేదని కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని అర్హులైన వికలాంగులకు ఒంటరి మహిళలకు వృద్ధులకు పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పాల్వంచ పట్టణంలో వివిధ కాలనీలలో డ్రైనేజీ రోడ్లు కరెంట్ పోల్స్ సమస్యను పరిష్కరించాలని మిషన్ భగీరథ పైపులు పగిలిపోయి ఎక్కడికి అక్కడ రోడ్లపై నీరు ప్రవహిస్తుందని వీటి పరిష్కారానికి కమిషనర్ చర్యలు తీసుకోవాలన్నారు సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో ప్రజలను సమీకరించి మరిన్ని పోరాటాలని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జ్యోతి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి పట్టణ కార్యదర్శి పి తులసీరామ్ కార్యవర్గ సభ్యులు కే సత్య వి సత్యవాణి టౌన్ కమిటీ సభ్యులు సులోచన గౌస్య మాధవి వింజ రాములు సీనియర్ నాయకులు పాల్గొన్నారు .

## సమస్యలు గుర్తించి మనమే పరిష్కరించుకోవటమే గ్రామ స్వపరిపాలన




**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )–** మన గ్రామ పంచాయతీ సమస్యలు మనమే గుర్తించి వాటిని పూర్తి చేసుకోవడమే స్థానిక స్వపరిపాలన ఉద్దేశం అని అదరపు డి ఆర్ డి ఓ – ఎన్. రవి సూచించారు. జగన్నాధపురం గ్రామపంచాయతీలో "జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం" సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడడం జరిగింది. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి, ఇంకుడు గుంత ఉండాలని సూచించారు. గ్రామ సభకు హాజరైన సభ్యుల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం పాల్వంచ మండలంలోని 36 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, కార్యదర్శి సాయిరాం, ఎస్ బి ఎం కన్సల్టెంట్ రేవతి, క్షేత్ర సహాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు .

## ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) –** కాశ్మీర్లో ఇటీవల జరిగిన ఉగ్రదాడికి నిరసనగా గురువారం రాత్రి చంద్రుగొండలోని ముస్లిం సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం నశించాలని ముష్కరులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. దేశంలో శాంతి భద్రతల కోసం అందరం కలిసి ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ మసీదు సెంటర్ నుంచి బొడ్రాయి మీదుగా బస్టాండ్ సెంటర్ ప్రధాన సెంటర్ వరకు శాంతియుత ర్యాలీ, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాజావుద్దీన్, యాకుబ్ అలీ, అహ్మద్, ఇమ్రాన్, వసీం, షబ్బీరు, షబీర్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటలు స్నేహ భావాన్ని, ఐక్యతను పెంచుతాయి

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ ) –**ఆటలు ఆరోగ్యంతో పాటు అందరిలోనూ స్నేహ భావాన్ని, ఐక్యతను పెంపొందించి దురలవాట్లను దూరం చేస్తాయని, శక్తి సామర్థ్యాలను కలిగించడంతో పాటుగా మానసిక స్థైర్యం, ధైర్యం పెంపొందిస్తాయని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. గురువారం పాల్వంచ మండలం దంతెలబోర ప్రీమియర్ లీగ్ పోటీల విజేతలు మొదటి బహుమతి ములకలపల్లి మండలం, 2వ బహుమతి బూర్గంపహాడ్ మండల జట్లకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు మద్యపానం, ధూమపానం వంటి ప్రమాదకరమైన వాటికి బానిస కాకుండా దేశానికి వెన్నెముకగా యువత శక్తివంతంగా కావాలని అన్నారు. మన ఊరు మన ఆట పేరిట ప్రీమియర్ లీగ్ పోటీలను నిర్వహిస్తున్న క్రీడా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా,ఓబిసి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్,ఓబీసీ నాయకులు బొబ్బాల.వెంకట్ యాదవ్,సోషల్ మీడియా సాయిచంద్,సాయి ప్రకాష్ ,౦ స్థానిక నాయకులు, పోటీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమంలో సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.

### ఈ నెల 26 న ఆలయంలో "రుద్రహోమం"

"మాసశివరాత్రి" సందర్భంగా తేది: 26.04.2025 శనివారం రోజున "రుద్రహోమం" ఉదయం 9.00గం౹ఎల నుండి మధ్యాహ్నం 1.00 గం? వరకు , స్వామివారి కళ్యాణం ఆలయ ఆవరణలో గల యాగశాలలో అత్యంత వైభవంగా, శాస్త్రోక్తముగా నిర్వహించబడును. కలియుగములో మానవులకు సంప్రాప్తించే కష్ట, నష్టముల నుండి విముక్తి కలిగించే మహిమాన్వితమైన హోమం రుద్రహోమమని పురాణాల ద్వారా తెలుస్తున్నది. ఇట్టి రుద్రహోమములో పాల్గొన్న వారికి రుద్రుడు (శివుడు) కష్టములు, దారిద్ర్యము, రుణబాధలు, ఇతర ఇబ్బందుల నుండి విముక్తులను చేసి ఆయురారోగ్య, అష్టశ్వర్యాలను కలుగచేయును. ఈ రుద్రహోమంలో పాల్గొనే భక్తులు ముందుగా గానీ, అదే రోజు గానీ రూ.1,516/– లను కట్టి గోత్రనామములు నమోదు చేసుకొని హోమంలో పాల్గొనగలరు. పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదము అందచేయబడును. ప్రత్యేక్షంగా పాల్గొనలేని భక్తుల పేర సంకల్పం చేసి హోమము నిర్వహించబడును. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరని కోరారు .

# నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి.......

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**
**-వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండ లేని సమయాల్లోనే కాంటా వేయాలి**
**-జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర బృందం**





ఖమ్మం (సూర్య బ్యూరో): కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర బృందంతో, ఐ.కె.పి., ప్యాక్స్, డి.సి.ఎం.ఎస్., మెప్మా, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అంతకువ ఎందు పౌరసరఫరాల కమీషనర్ కార్యాలయం నుంచి డిప్యూటీ కమీష నర్, జనరల్ మేనేజర్ ప్రొక్యూర్ మెంట్, ఎస్.డబ్ల్యు.సి జనరల్ మేనేజర్ కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నేలకొండపల్లి మండలంలోని అరుణాచల రైస్ మిల్లును తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు రికార్డు పరిశీలించిన రాష్ట్ర బృందం ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు సీరియల్ నెంబర్ పాటించాలని, కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ఎండ ప్రభావం తీవ్రంగా ఉన్నందున వృద్ధులను ఎవ్వరిని కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచకూడదని, ఎండ లేని సమయాల్లోనే కాంటా వేయాలని, రైతులకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ అందు బాటులో ఉంచాలని సూచించారు.రైస్ మిల్లుల వద్ద కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన ధాన్యం త్వరితగతిన అన్ లోడ్ చేసి వివరాలను ఓపిఎంఎస్ లో అప్ డేట్ చేసుకోవాలని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బియ్యం మే నెల వరకు చెల్లించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ఇప్పటి వరకు రైతుల వద్ద నుంచి 29 వేల 695 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, జిల్లాలో 799 మంది రైతుల నుంచి 6 వేల 165 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 3 కోట్ల 8 లక్షల 25 వేల 600 రూపాయలు బోనస్ రూపంలో చెల్లించామని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల డిప్యూటీ కమీషనర్ కొండలు రావు, జనరల్ మేనేజర్ నాగేశ్వర్ రావు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ (సిఎస్.), ఖమ్మం రూరల్, నేలకొండపల్లి సి.ఎస్. ఆర్.ఐ, పాల్గొన్నారు.

# మామిడి పండ్ల మార్కెట్‌ను వినియోగించుకోవాలి ......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**సహజ సిద్ధంగా పండిన మామిడి పండ్ల విక్రయం**
**వివిధ సీజన్ లలో వచ్చే పండ్లను మార్కెట్ లో అమ్మేలా చర్యలు**
**ఖమ్మం నగరంలో మామిడి పండ్ల మార్కెట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం (సూర్య బ్యూరో): రైతులు, వినియోగదారులు మామిడి పండ్ల మార్కెట్ ను వినియోగిం చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం ఖమ్మం నగరం రోటరీ నగర్ లో గల వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేసుకున్నామని, మొదటి రోజున మూడు స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని, విస్తృత ప్రచారం కల్పించి రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూడాలని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయిస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని, దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వినియోగ దారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యాపారులకు పండ్ల కవర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ అలీమ్, స్థానిక కార్పొరేటర్ నీరజ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సంజయ్ మృతికి టి యు సి ఐ ప్రగాఢ సానుభూతిని


సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సిపిఐ ఎం ఎల్(మార్క్సిస్ట్-లెనినిస్ట్) మాస్ లైన్ పొలిట్ బ్యూరో సభ్యుడు టీ యు సి ఐ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ సంజయ్ సింఘ్వి ముంబైలోని హిందూజా ఆసుపత్రిలో మరణించారన్నారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా కోశాధికారి ఏ శరత్ మాట్లాడుతూ ఆయన ఇంటర్నేషనల్ కోఆర్డినేషన్ ఆఫ్ రివల్యూషనరీ పార్టీస్ అండ్ ఆర్గనైజేషన్స్ (ఐ కార్) యొక్క ఆసియా కో-ఆర్డినేటర్ సేవలందించి అసలైన కు అంతర్జాతీయ సంబంధాలను నెలకొల్పారని అన్నారు . కాకర్లపల్లి హమాలీ కార్మికులతో నివాళులర్పించడం జరిగింది.ప్రారంభం నుండి ఆయన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీగా ఉన్నారు. కామ్రేడ్ సంజయ్ 40 సంవత్సరాలకు పైగా విప్లవాత్మక కమ్యూనిస్ట్ ఉద్యమంలో చాలా చురుకుగా ఉన్నారు. కామ్రేడ్ సంజోయ్ మరణం మన కార్మిక ఉద్యమానికి మరియు మన దేశ విప్లవాత్మక కమ్యూనిస్ట్ ఉద్యమానికి మరియు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర నష్టం. వాటిల్లుతుందని అన్నారు




ఆయన మృతికి టి యు సి ఐ సత్తుపల్లి ఏరియా కమిటీ నుంచి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. కామ్రేడ్ సంజయ్ కలను నెరవేర్చడానికి క కార్మిక వర్గం దృఢ నిశ్చయంతో ప్రమాణం చేయాలని – స్వేచ్ఛాయుత, స్వతంత్ర, ప్రజాస్వామ్య మరియు సోషలిస్ట్ భారతదేశం. నెలకొల్పటమే సంజయ్ సింగ్ కి ఇచ్చే నిజమైన ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ వాసం శ్రీను మట్టా కృష్ణ అంజి అంజన్ రావు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు అధికారికంగా 67 టీఎంసీల కేటాయింపు

**-సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు**
**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం జిల్లాలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు 67 టీఎంసీలు కేటా యిస్తూ కేంద్రం అధికారికంగా నిర్ణయం తీసుకుందని, దాంతోపాటు సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణానికి సాంకేతిక అనుమ తులు మంజూరు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం ద్వారా ఖమ్మం జిల్లాలోని వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ కార్యక్రమాన్ని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కేంద్రానికి స్పష్టమైన సమాచారం ఇప్పించి, వారిని ఒప్పించి అధికారిక అనుమతులు సాధించారని ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి ఉత్తం ను అభినందించారు. మంత్రి ఉత్తం ప్రయత్నం ద్వారా భవిష్యత్తులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున బీడు భూములు సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది అని డిప్యూటీ సీఎం తెలిపారు. దశాబ్దాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం మూలంగా అధికారిక అనుమతులు సాధించడం అభినందనీయం అన్నారు.

# రైతుల సమస్యపై మండుటెండలో బైక్ పై కలెక్టర్



తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు ఏర్పాటు చేసిన రైతు సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొనటానికి వచ్చిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు గ్రామంలోని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టికి తీసుకురాగా వెను వెంటనే మండుటెండను సైతం లెక్కచేయకుండా గ్రామస్తుని ద్విచక్ర వాహనంపై ద్వారా కనుగొను కేంద్రాన్ని చేరుకున్నాడు.ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని సంబంధిత శాఖ ఉన్నత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించాడు.జిల్లా బాస్ స్థానంలో ఉండి రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని ఒక మారుమూల గ్రామానికి ఒత్తిడి సమయంలో వేరే కార్యక్రమం పనిమీద వచ్చి కూడా రైతులు పడుతున్న బాధలు విని,రైతులు చెప్పిన సమస్యకు వెంటనే స్పందించి మండుటెండలో అతి సామాన్యుడిలా బైక్ పై ప్రయాణించి సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీచేసిన కలెక్టర్ ను చూసి రైతుల శభాష్ కలెక్టర్ అంటున్నారు.

# వీరనారీమణుల ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులకు ఘన సన్మానం



ఖమ్మం (సూర్య బ్యూరో): వీరనారీ మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులకు లంబాడి హక్కుల పోరాట సమితి ( నంగారా బేరి ) హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో ఇటీవల ఘనంగా సన్మానించారు. భామ్ సేఫ్ జాతీయ అధ్యక్షుడు వామన్ మేస్రం, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్ , మాజీ కలెక్టర్ , బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు , ప్రముఖ బీసీ నాయకులు నార గోని లకు ఘనంగా సన్మానించారు. పూలమాలలు , శాలువాలతో సత్కరించి , వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , వీర నాది మండల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా కార్యదర్శి లలిత బాయి , అధికార ప్రతినిధి త్రివేణి , గౌరవ అధ్యక్షురాలు కే. లక్ష్మి , సహాయ కార్యదర్శి ప్రమీల , ఉపాధ్యక్షురాలు సరోజిని , బి. జ్యోతి , మీడియా ఇంచార్జ్ విజయ , ఆఫీస్ ఇంచార్జ్ చందు , మేఘన , భవాని తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల

-సీతారామ ప్రాజెక్ట్ లకు టీఏసీ గ్రీన్ సిగ్నల్
-పరుగులు పెట్టనున్న సీతారామ ప్రాజెక్ట్
-సీఎం రేవంత్, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు



ఖమ్మం సూర్య ప్రతినిధి

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్ట్ సమీకృత డి.పి.ఆర్ కుసెంట్రల్ వాటర్ కమిషన్ (సాంకేతిక సలహా కమిటీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో సీతారామ ప్రాజెక్టు పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కల సాకారం దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేయాలని తలంపుతో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మహబూబాద్ జిల్లా ప్రజల పక్షాన రైతాంగం పక్షాన మంత్రి తుమ్మల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. టి ఏ సి సీతారామ ప్రాజెక్టులకు పచ్చ జెండా ఊపడంతో లక్షలాది ఎకరాల బీడు భూములు సాగులోకి రానున్నాయి. 2023 జనవరి 27న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరియు సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్ట్ డి.పి. ఆర్ ను అనుమతులు కొరకు సెంట్రల్ వాటర్ కమిషన్ కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో పలుమార్లు సమావేశాలు తర్వాత ప్రాజెక్టుకు అనుమతులు టిఏసి నిర్ణయం తీసుకుంది. సీతారామ ప్రాజెక్ట నిర్మాణం పూర్తయితే ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 11 నియోజకవర్గాలు 31 మండలాల్లో 4,15,620 ఎకరాల కొత్త ఆయకట్టు మరియు 3,72,068 ఎకరాల స్థిరీకరణ ఆయకట్టు సాగులోకి రానుంది. ఈ ప్రాజెక్ట్ కి సెంట్రల్ వాటర్ కమిషన్ హైడ్రాలజీ డైరెక్టరేట్ నుండి 67.05 టి.యమ్.సి (సాగు నీటికి 63.13 టి.యమ్.సి, అలాగే త్రాగు నీటి కోసం 2.12 టి.యమ్.సి మరియు ఎవపోరేషన్ కి 1.80 టి.యమ్.సి) కి అనుమతులు లభించాయి. సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్ట్ ద్వారా 282.80 మెగా వాట్ జల విద్యుత్ ఉత్పత్తి కి సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతులు ఇచ్చినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరియు సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్ట్ డి.పి.ఆర్ (%ఞా=%) కు సంబంధించి సెంట్రల్ వాటర్ కమిషన్ (%జఔజ%) వారి నుండి సాంకేతిక సలహా కమిటీ అనుమతుల కోసం ఫిబ్రవరి 12న కేంద్ర జలశక్తిశాఖ సెక్రెటరీ దేబశ్రీ ముఖర్జీ ఆధ్వర్యంలో టెక్నికల్ అడ్వైజరీ కమిటీ 157 వ సమావేశంలో ఫైల్ అందజేసినట్లు మంత్రి తుమ్మల వివరించారు.

ప్రస్తుతం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ 104 కిలోమీటరు వరకు నిర్మాణం పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే సత్తుపల్లి ట్రంకు %ఉ% పాలేరు లింకు కాలువలో 60 కిలోమీటర్ల వరకు పూర్తి పూర్తి చేసినట్లు వెల్లడించారు. మిగిలిన 125 కిలోమీటర్ల కాలువ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 8 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు అన్నింటికీ టెండర్లు నిర్వహించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన భూసేకరణ నిమిత్తము %ప్రా% షెడ్యూల్స్ సంబంధిత జిల్లా కలెక్టర్లను (ఖమ్మం , కొత్తగూడెం) గ్రామసభలు మరియు ఎంజాయిమెంట్ సర్వే పురోగతి దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టును పరుగులు పెట్టించి నిర్మాణం పూర్తి చేసి ప్రజల కు సాగు, త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# ప్రతి ప్రాణం విలువైనది - శాంతికై మన కంఠం కలుపుదాం

- ఎమ్మెల్యే మట్ట దంపతులు.
- పహల్గాం జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదులను ఖండిస్తూ నిరసన...



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

జమ్మూకాశ్మీర్ పహల్గామ్ లో నరరూప రాక్షసులు పాకిస్థాన్ ఉగ్రమూకలు సృష్టించిన మారణకాండ ను నిరసన వ్యక్తం చేస్తూ సత్తుపల్లి శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టారాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టాదయానంద విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో సత్తుపల్లిలో సర్వ మతాల వారితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జై భారత్.. జై జై భారత్ ... హిందూ ముస్లిం... క్రిస్టియన్ భాయ్ భాయ్ అంటూ మూడు రంగుల జాతీయ.పిక్కటిల్లేలా వేలాదిమంది ప్రజలు పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాత సెంటర్ నుంచి బస్టాండ్ రింగ్ సెంటర్ వరకూ భారీగా కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సమైక్యత ర్యాలీని ఉద్దేశించి సర్వ మతాలు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదం నశించాలి మానవత్వం వర్ధిల్లాలి అని దేశంలో మతకల్లోలాలు సృష్టించాలని, దేశ సార్వభౌనోత్వాన్ని దెబ్బతీయాలని, దేశాన్ని ముక్కలు చేయాలని పాకిస్తానీ ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని వారి ఆటలు సాగవని మేమంతా భాయ్ భాయ్ అంటూ జీవనం సాగిస్తామని జమ్మూ కాశ్మీర్లో మారణ హోమం సృష్టించిన ఉగ్ర మూకలను తక్షణమే బంధించి ఈ మారణ హోమానికి కారణమైన వారిని వారి వెనకాల ఉన్న వారిని శిక్షించాలని ఏకకంఠంతో పిలుపునిచ్చినారు . ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం సోదరులు, హిందువులు ,క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులతో రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.
-సేంద్రీయ పద్ధతుల్లో సాగు పంటలపై రైతులు దృష్టి సారించాలి.
-రైతులలో నమ్మకం కలిగించేలా వ్యవసాయ విద్యార్థులు రైతులతో
-మమేకమై క్రొత్త సాగు పద్ధతులు పాటించేలా క్షేత్రస్థాయిలో పని చేయాలి,-ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైరా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్.










ఖమ్మం (సూర్య బ్యూరో): / కుర్నవల్లి ఏప్రిల్ - 24:

యాజమాన్య పద్ధతులను అనుసరించి ఆధునిక సాగుతో రైతులకు లాభాలు పెంచడమే లక్ష్యంగా వ్యవసాయశాఖ అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలోని రైతువేదిక నందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైరా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో నాలుగో సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులు రైతులకు నూతన సాగు విధానం పై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఎగ్జిబిషన్ విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు తిలకించారు. వారు నూతన సాగు పద్ధతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలు మాత్రమే కాదని, మనమంతా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చామని, వ్యవసాయాన్ని మరిచిపోతే మన అస్తిత్వం కోల్పోతామని అన్నారు. వ్యవసాయం ఉంటేనే మనకు ఆహార భద్రత ఉంటుందని, 50 సంవత్సరాల క్రితం దేశంలో ఆహార సంక్షోభం ఉండేదని, ఇతర దేశాలు అందించే ధాన్యంపై ఆధార పడ్డామని, వ్యవసాయ విప్లవం తర్వాత దేశం ఆహార స్వావలంబన సాధించిందని కలెక్టర్ తెలిపారు. ఆహార సంక్షోభ ప్రమాదం వచ్చినప్పుడు ఆధునిక పద్ధతులలో వ్యవసాయంపై దృష్టి సారించి,ప్రస్తుతం దేశ అవసరాలకు మించి పండించే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. వ్యవసాయ విద్యార్థులు రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని సేవలు చేయాలని, అన్నదాత అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడాలని సూచించారు. విద్యార్థులు రైతులతో మమేకమై క్రొత్త సాగు పద్ధతులు పాటించేలా,దిగుబడి పెంచి నికర ఆదాయం వచ్చే విధంగా ఎప్పుడూ సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వాళ్ళ కష్టసుఖాలు తెలుసుకొని, మెరుగైన సేవలు అందించాలని, ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. వ్యవసాయ విద్యార్థులు రాబోయే రోజుల్లో వ్యవసాయ అధికారులుగా, శాస్త్రవేత్తలుగా మరియు వివిధ రంగాల్లో స్థిరపడాలని సూచించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు చదువుకోవడానికి అనువైన వాతావరణం మరియు విద్యార్థులు నేర్చుకోవడానికి అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నామని, విద్యార్థులు నేరుగా చూసి నేర్చుకోవడానికి అన్ని రకాల పద్ధతులను కళాశాలలో ఏర్పాటు చేశామని విద్యార్థులు అన్ని వసతులు ఉపయోగించుకొని మరింత బాగా చదివి రైతులకు సేవలు అందించాలని కోరారుకార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. శాస్త్రవేత్తలు రైతులకు వివిధ పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, డా. జె. హేమంత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి , తల్లాడ మండల తహసీల్దార్ సురేష్ కుమార్, వ్యవసాయ అధికారి తాజుద్దీన్, విస్తరణ అధికారి త్రివేణి, డా. మధుసూదన్ రెడ్డి, డా. ఝాన్సీ, డా. శ్రవణ్, శాస్త్రవేత్త ఫణిశ్రీ, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రమణమ్మ దశదిన కార్యక్రమనికి హాజరైన పువ్వాళ దుర్గాప్రసాద్..



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సతీమణి రమణమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. ఆమె దశ దినకర్మ కార్యక్రమం వెంకటాపురం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిద్దంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు , ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, సీనియర్ నాయకులు యర్రమల పూర్ణచంద్రారెడ్డి , ఏవి కృష్ణారావు ,భోగ్గుల గోవర్ధన్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తలపరెడ్డి నాగిరెడ్డి జిల్లా నాయకులు పంబి శివ, రాజీవ్ గాంధీ , నంద్రు జనార్ధన్, దేవరకొండ శ్రీను , మేకల రమేష్ , కె సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.